తెలుగు దినపత్రిక
# సిరి
People's Voice వార్త పత్రిక
RNI TG TEL/ 26/A0381
03-07-2026
శుక్రవారం హైదరాబాద్
సంపుటి: (volume): 1
సంచిక: (ISSUE): 145
PUBLISHED FROM HYDERABAD పేజీలు-8 వెల:రూ.4 /–

తెలుగు దినపత్రిక
సిరి People's Voice వార్తపత్రిక
www.siridaily.com
RNI:TGTEL/26/A0381
siridailynews@gmail.com
/siridailynews
@siridailynews
epaper.siridaily.com
విలేకరులు కావలెను
ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న సిరి దినపత్రిక లో తెలంగాణలోని అన్ని జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్ తో పాటు, అన్ని జిల్లాలోని నియోజకవర్గ కేంద్రాలకు మరియు మండలాలకు విలేకరులు కావలెను.
99897 78881, 7702344303, 9440451575



## అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం

- స్కూళ్లు, జూనియర్ కాలేజీల్లో ఉపాధ్యాయులు, సిబ్బందికి కూడా
- వీబీజీ పథకంపై సుప్రీం కోర్టుకు
- టిమ్స్ లో భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలు
- మూసీ ఫేజ్1 అభివృద్ధి కోసం రూ.7,345 కోట్లు మంజూరు
- మంత్రిమండలి నిర్ణయాలు

2



## డీఎస్పీ భీంరెడ్డి ఇంట ఏసీబీ సోదాలు!

- రూ. 200 కోట్ల అక్రమాస్తుల గుట్టురట్టు
- రాష్ట్రవ్యాప్తంగా 20 చోట్ల ఏకకాలంలో మెరుపు దాడులు
- నార్సింగి విల్లాలో భారీగా నగదు, బంగారం, వెండి ఆభరణాల స్వాధీనం
- బినామీల చిట్టా విప్పిన డైరీ.. కస్టడీలోకి తీసుకున్న ఏసీబీ
- పటాన్‌చెరు డీఎస్పీగా పనిచేస్తూ అక్రమ వసూళ్లకు పాల్పడినట్లు గుర్తింపు

2








## తొడగొట్టి తోకముడిచిన మంత్రులు

- మూడు గంటలు వేచి ఉన్నా అడ్రస్ లేని జూపల్లి
- మేం గన్ పార్కుకు వెళ్లకుండా నాటకాలు ఆడారు
- హరీష్‌రావు, ఇతర నేతల్ని అరెస్టు చేయడం సిగ్గుమాలిన చర్య
- ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, జూలై 2 సిరి న్యూస్:** అప్పులపై చర్చకు సిద్ధమని సవాళ్లు విసిరిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన మంత్రులు తీరా సమయం వచ్చేసరికి తోకముడిచి పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సవాల్ విసిరి చేతకాక పారిపోయిన ఈ సన్నాసుల బాగోతాన్ని ఇవాళ రాష్ట్ర ప్రజలంతా కళ్లారా చూశారని మండిపడ్డారు. తానే స్వయంగా తెలంగాణ భవన్ కు వస్తున్నానని ప్రగల్భాలు

మిగతా 2వ పేజీలో..

## సెల్ఫ్ గోల్ కొట్టిన ప్రభుత్వం

- మాట తప్పిన జూపల్లి రాజీనామా చేయాలి
- ఫోన్ చేస్తే మంత్రులు సమాధానం చెప్పలేదు
- ఒక శాఖపై మరో శాఖ కోర్టుకు వెళ్లే దుస్థితి
- మాజీ మంత్రి హరీష్‌రావు

3




# గన్‌పార్క్ వేదికగా కాంగ్రెస్–బీఆర్ఎస్ రాజకీయ పోరు






- రాష్ట్ర అప్పులపై బహిరంగ చర్చకు సవాళ్లు, ప్రతి సవాళ్లు
- తెలంగాణ భవన్ నుంచి బయల్దేరిన హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు
- తోపులాట.. హరీశ్‌రావు సహ బీఆర్ఎస్ నేతల అరెస్ట్
- తెలంగాణ భవన్‌లో జూపల్లి కోసం ప్రత్యేక కుర్చీ ఏర్పాటు

**హైదరాబాద్, జూలై 2 సిరి న్యూస్:** తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ పోరు మరింత వేడెక్కింది. రాష్ట్ర అప్పులు, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఆర్థిక వ్యవహారాలు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై వస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఇరు పార్టీల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగుతున్నాయి. ఈ వివాదం గన్‌పార్క్ కేంద్రంగా మారడంతో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది.
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు తెలంగాణ భవన్‌లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్ర అప్పులపై కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలకు పూర్తి ఆధారాలతో సమాధానం చెబుతామని, ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధమని వారు ప్రకటించారు.

**జూపల్లి సవాల్..**

మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా బీఆర్ఎస్ నేతలకు గట్టి సవాల్ విసిరారు. బీఆర్ఎస్ పాలనలో రూ.7 లక్షల కోట్లకు పైగా అప్పులు చేశారనే విషయాన్ని ఇప్పటికే ఆధారాలతో వెల్లడించానని

మిగతా 3వ పేజీలో..

## బీఆర్ఎస్ చేసిన అప్పులపై చర్చకు సిద్ధమే

- ఇంత జరుగుతున్నా ఆర్ ఎందుకు మాట్లాడరు
- మండిపడ్డ మంత్రి జూపల్లి

2



## 'క్యూర్'లో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

- తుది దశలో స్థలాల సేకరణ
- దశలవారీగా ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు
- 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టుగా వెయ్యి ఇళ్ల నిర్మాణం
- రెవెన్యూ మంత్రి పొంగులేటి

2







## ఖమ్మంలో ఖాకీ కుంభకోణం..

- పోలీసులే దోపిడీ ముఠా..
- గంగారం డెకాయిటీ కేసును ఛేదించిన పోలీసులు
- ముఠాలో ఇద్దరు పోలీసుల పాత్ర వెలుగులోకి
- 12 మంది అరెస్ట్..
- రూ.17.60 లక్షల నగదు స్వాధీనం
- మరో ఇద్దరు నిందితుల కోసం గాలింపు కొనసాగింపు

2



## గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

- ఎన్నికైన ప్రజాప్రతినిధులతోనే చర్చిస్తాం
- కేసీఆర్ లాగా కడప కాంట్రాక్టర్లకు టెండర్లు ఇవ్వలేదు
- ఆరఎస్ విమర్శలపై మంత్రి పొన్నం ప్రతి విమర్శలు

3





## స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లలో గంజాయి

- స్మగ్లర్ల కొత్త ఎత్తులు
- హైదరాబాద్ పోలీసుల ఆపరేషన్‌లో గుర్తింపు
- వివరాలు వెల్లడించిన నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్

2

## పోలీస్ శాఖ కీలక నిర్ణయం

- మాజీ డీజీపీలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు
- భారీగా భద్రత కూడా తగ్గిస్తూ ఆదేశాలు

3




## 2వేల అదనపు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

- సీఎంను కోరిన ఆదివాసీ, గిరిజన ఎమ్మెల్యేలు

3



## సీఐడీ డీఎస్పీ భీంరెడ్డి ఆస్తులపై ఏసీబీ దృష్టి

- సోదాల్లో డైరీ స్వాధీనం.. 15 మంది బినామీల వివరాల గుర్తింపు
- రూ.200 కోట్ల విలువైన ఆస్తుల ఆనవాళ్లు.. కేజీ బంగారం, నగదు స్వాధీనం




2

# సీఐడీ డీఎస్పీ భీంరెడ్డి ఆస్తులపై ఏసీబీ దృష్టి

- సోదాల్లో డైరీ స్వాధీనం.. 15 మంది బినామీల వివరాల గుర్తింపు
- రూ.200 కోట్ల విలువైన ఆస్తుల ఆనవాళ్లు.. కేజీ బంగారం, నగదు స్వాధీనం
- మరో రెండు రోజుల పాటు కొనసాగనున్న తనిఖీలు

హైదరాబాద్, జూలై 2 సిరి న్యూస్:

సీఐడీ డీఎస్పీ భీంరెడ్డి నివాసంతో పాటు పలు ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు నిర్వహిస్తున్న సోదాల్లో కీలక విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తనిఖీల సందర్భంగా భీంరెడ్డి నివాసంలో ఓ డైరీని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అందులో 15 మంది బినామీల పేర్లు నమోదై ఉన్నట్లు గుర్తించినట్లు సమాచారం. ఇప్పటివరకు జరిగిన సోదాల్లో సుమారు రూ.200 కోట్ల విలువైన ఆస్తుల ఆనవాళ్లను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది.
హైదరాబాద్‌తో పాటు మొత్తం 16 ప్రాంతాల్లో భీంరెడ్డికి చెందిన ఆస్తులను అధికారులు గుర్తించినట్లు సమాచారం. సోదాల్లో కేజీ బంగారం, రూ.40 లక్షల నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. మిగిలిన ఆస్తులకు సంబంధించిన పత్రాలు, ఆర్థిక లావాదేవీలపై కూడా అధికారులు పరిశీలన కొనసాగిస్తున్నారు.

**విస్తృతంగా దర్యాప్తు**

భీంరెడ్డి 1995లో ఎస్సైగా పోలీసు శాఖలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం సీఐగా పదోన్నతి పొంది రాయదుర్గం, వనస్థలిపురం, చిక్కడపల్లి పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. తర్వాత డీఎస్పీగా పదోన్నతి పొందిన ఆయన పటాన్‌చెరు డివిజన్‌లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం సీఐడీ డీఎస్పీగా పనిచేస్తున్నారు.

**రెండు రోజుల పాటు సోదాలు**

భీంరెడ్డిపై గతంలోనే అక్రమాస్తులు కూడబెట్టారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహిస్తున్నారు. ఆస్తులకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తూ పత్రాలను పరిశీలిస్తున్నారు. మరో రెండు రోజుల పాటు తనిఖీలు కొనసాగనున్నట్లు సమాచారం. అధికారులు సేకరిస్తున్న ఆధారాల ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టే అవకాశం ఉంది.

# ఖమ్మంలో ఖాకీ కుంభకోణం..

ఖమ్మం, జూలై2 సిరి న్యూస్:

ఖమ్మం జిల్లా సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గంగారం గ్రామంలో జరిగిన డెకాయిటీ కేసును పోలీసులు ఛేదించారు. కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి 12 మంది నిందితులను అరెస్ట్ చేశాయి. ఈ ముఠాలో విధుల్లో ఉన్న ఇద్దరు పోలీసు సిబ్బంది కూడా ఉండటం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. అరెస్టైన వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించగా, మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

**యూనిఫాం చాటున నేరాలకు పాల్పడి..**

ఈ కేసులో టీజీఎస్పీ 15వ బెటాలియన్‌కు చెందిన కానిస్టేబుల్ ముల్లగిరి వర్దన్, ఆర్ఎస్ఐ ఋషీ బేరా కేశవరావు కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు సిబ్బందే నేర ముఠాతో చేతులు కలిపి దోపిడీలకు పాల్పడటం తీవ్ర చర్చకు దారితీసింది. బ్లాక్ మనీని వైట్ మనీగా మారుస్తామని నమ్మబలికి, రూ.10 లక్షలు ఇస్తే రూ.40 లక్షలు ఇస్తామని ఆశ చూపిస్తూ బాధితులను మోసం చేసినట్లు పోలీసులు గుర్తించారు.

**పోలీసుల్లా నటించి దోపిడీ**

నగదు మార్పిడి పేరుతో బాధితులను ముందుగా నిర్ణయించిన ప్రాంతానికి రప్పించిన ముఠా, అక్కడ పోలీసు యూనిఫాంలు, పోలీసు టీషర్టులు, రైన్‌కోట్లు ధరించి హ్యాండ్‌కఫ్‌లతో దాడికి దిగేది. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బెదిరించి బాధితుల వద్ద ఉన్న అసలు నగదును లాక్కొని వాహనాల్లో పరారయ్యేవారు. తమ వద్ద ఉన్న నగదు నిజమైనదేననే నమ్మకం కల్పించేందుకు పిల్లలు ఆడుకునే రూ.500 డమ్మీ కరెన్సీ నోట్లను బండిళ్లుగా తయారు చేసి ఉపయోగించినట్లు విచారణలో వెల్లడైంది.

**భారీగా నగదు, వాహనాల స్వాధీనం**

నిందితుల నుంచి రూ.17.60 లక్షల నగదు, రెండు ఇన్నోవా కార్లు, ఒక ఎర్టిగా కారు, ఒక టీవీఎస్ యాక్సెస్ ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. అలాగే 16 సెల్‌ఫోన్లు, పోలీసు యూనిఫాంలు, హ్యాండ్‌కఫ్‌లు, రైన్‌కోట్లు, రూ.500 డమ్మీ కరెన్సీ నోట్లకు చెందిన 80 బండిళ్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.
గంగారం డెకాయిటీ కేసులో పరారీలో ఉన్న మరో ఇద్దరు నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయని కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ వెల్లడించారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని తెలిపారు.




# 'క్యూర్'లో ఇందిరమ్మ ఇళ్లకు త్వరలో టెండర్లు

హైదరాబాద్, జూలై 23 సిరి న్యూస్ :

క్యూర్ పరిధిలోని ఇన్నర్ రింగ్ రోడ్ ప్రాంతంలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే టెండర్లు పిలవనుందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మూడు కార్పొరేషన్ల పరిధిలో లక్ష ఇళ్ల నిర్మాణానికి అవసరమైన స్థల సేకరణ మరో రెండు నుంచి మూడు రోజుల్లో పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు సంబంధించిన పట్టాలను సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, స్థానికఎమ్మెల్యే రాజాసింగ్ తదితరులతో కలిసి మంత్రి పొంగులేటి లబ్ధిదారులకు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల మాదిరిగా కాక కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అనే లక్ష్యంతో ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. క్యూర్ పరిధిలోని 19 నియోజకవర్గాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఒక్కోచోట కనీసం 500 నుంచి 1000 ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. అనంతరం రెండో, మూడో విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఒక్కో నియోజకవర్గానికి 5500 వరకు ఇళ్లు కేటాయించిన విషయాన్ని గుర్తు చేస్తూ పట్టణ ప్రాంతాల్లో భూమి విలువ ఎకరాకు రూ.100 నుంచి రూ.200 కోట్ల వరకు ఉన్నా కూడా ఆ భూముల విలువను పక్కనబెట్టి పేదలకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి వారి పేరిట పట్టాలు ఇస్తామని మంత్రి తెలిపారు. ధూల్‌పేట ప్రాంతంలో గత ప్రభుత్వ కాలంలో అసంపూర్తిగా నిలిచిపోయిన 125 ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి అందిస్తున్నామని, మిగిలిన పేదలకు కూడా ఇళ్లు మంజూరు చేసేలా పరిసర ప్రాంతాల్లో స్థలాలను గుర్తించేందుకు కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ విషయంలో ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.

# తొడగొట్టి తోకముడిచిన మంత్రులు

మొదటిపేజీ తరువాయి



పలికిన మంత్రి జూపల్లి కృష్ణారావు కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి శాలువాతో మూడు గంటలపాటు వేచి చూసినా రాలేదన్నారు. మంత్రి రాకుండా మొహం చాటేయడంతోపాటు మరో చోట డ్రామాకు తెరలేపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరికి గన్ పార్క్ వద్ద చర్చకు సిద్ధమై బయలుదేరిన హరీశ్ రావును ఇతర నేతల్ని అరెస్టు చేయడం, తమను అడుగడుగునా అడ్డుకోవడం సిగ్గుచేటు అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. అక్కడ కూర్చుని మంత్రులు సవాళ్లు విసరడం, ఇక్కడ పోలీసులను పెట్టి అడ్డుకోవడం ఈ ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. కంచన్ బాగ్ పోలీస్ స్టేషన్‌లో కు తరలించిన నేతలను పరామర్శించేందుకు కూడా వెళ్లనీయకుండా అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రికి, మంత్రులకు నిజంగానే చర్చించే దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని కేటీఆర్ సవాల్ విసిరారు. సభలో మైక్ కట్ చేయకుండా తమకు మాట్లాడే అవకాశం ఇస్తే ఈ ప్రభుత్వ రెండున్నరేళ్ల డొల్లతనాన్ని, అవినీతి బండారాన్ని మొత్తం బట్టబయలు చేస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన అబద్ధపు హామీలు, పరిపాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రభుత్వం నిత్యం ప్రయత్నిస్తోందని, ఇలాంటి శిఖండి రాజకీయాలను ప్రజలు సహించరని హెచ్చరించారు. రెండున్నరేళ్లలో అనుముల బ్రదర్స్ రాష్ట్రాన్ని నిలువునా దోచుకుంటున్నారని, అదానీని మించిన ఆస్తులు కూడబట్టారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రస్తుతం సాగుతున్నది ప్రజా పాలన కాదని, రాక్షస పాలన అని కేటీఆర్ విమర్శించారు. ఎక్సైజ్ శాఖలో హోలోగ్రామ్ టెండర్లలో మంత్రి కొడుకు, సీఎం అల్లుడి పంచాయతీ భరించలేకే ఐఏఎస్ అధికారి రిజ్వీ రాజీనామా చేశారని, బీర్ల కోసం తెచ్చిన జీవోపై జూపల్లికి కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పాలనలో కేవలం 2.80 లక్షల కోట్ల అప్పు చేసిందని ఆర్బీఐ, కాగ్ లెక్కలు చెబుతుంటే సీఎం, డిప్యూటీ సీఎంలు పొంతన లేని కాకి లెక్కలతో ప్రజలను మభ్యపెడుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో 'ఆర్ఆర్ టాక్స్' వసూలు చేస్తున్నారని స్వయంగా ప్రధానమంత్రి మాట్లాడినా ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని బీజేపీని ప్రశ్నించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై జరిగిన ఈడీ దాడుల విచారణ ఏమైందో బండి సంజయ్ సమాధానం చెప్పాలన్నారు. అమృత్ టెండర్లలో జరిగిన భారీ అవినీతిపై ఎందుకు విచారణ జరపడం లేదని, కాంగ్రెస్ సర్కారులో బీజేపీ ఎంపీలకు కాంట్రాక్టులు ఎలా దక్కుతున్నాయో సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. సీఎం, మంత్రులు ఇవాళ పారిపోయినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, నాలుగు కోట్ల ప్రజల పక్షాన నిత్యం ప్రజాక్షేత్రంలో నిలదీస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. నిన్న ఒకే వేదికపై ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం పొంతన లేని గణాంకాలు చెప్పి అడ్డంగా దొరికిపోయారని ఎద్దేవా చేశారు. గతంలో నోట్ల కట్టలతో దొరికిన రేవంత్ కు రాష్ట్రంలో విశ్వసనీయతే లేదన్నారు. కోటి ఎకరాలను నిషేధిత జాబితాలో పెట్టి ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు. పొంగులేటి కుమారుడు వట్టినాగులపల్లిలో కంపెనీలపై పడి భూములను దోచుకుంటున్నారని ఆరోపించారు. తాము హైదరాబాద్‌లో లక్ష డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టాం.. దమ్ముంటే పొంగులేటి లక్షా ఒకటో ఇల్లు కట్టి చూపించాలని సవాల్ విసిరారు. 6 గ్యారంటీలు 420 హామీలు 14 డిక్లరేషన్ల పేరిట రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను రేవంత్ సర్కార్ చేసిన ద్రోహాన్ని ఎండగడతామని తెలిపారు. త్వరలోనే రైతు సంగ్రామ సదస్సులు, యువజన, విద్యార్థి సదస్సుల ద్వారా కాంగ్రెస్ మోసాలను ఎక్కడికక్కడ నిలదీసి ప్రజలను చైతన్యవంతం చేస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు.

**5000 ఉద్యోగాలకే నోటిఫికేషన్ అని మోసం చేస్తోంది**

రాష్ట్రంలో 20 వేల పోలీసు ఉద్యోగ ఖాళీలు ఉంటే కేవలం 5000 ఉద్యోగాలకు మాత్రమే నోటిఫికేషన్ వేస్తామని ప్రభుత్వం దారుణంగా మోసం చేస్తున్నదని పోలీసు ఉద్యోగాల అభ్యర్థులు మండిపడ్డారు. వందలాదిమంది అభ్యర్థులు తెలంగాణ భవన్ కు తరలివచ్చి కేటీఆర్ ను కలిశారు. పోలీసు ఉద్యోగ నోటిఫికేషన్ కోసం రెండున్నరేళ్లుగా తాము కోచింగ్ తీసుకుని సిద్ధమైతే ప్రభుత్వం తూతూమంత్రంగా నోటిఫికేషన్ వేసి చేతులు దులుపుకునే కుట్ర చేస్తున్నదని ఆయన దృష్టికి తెచ్చారు. నిరుద్యోగుల నిరసనలతో అశోక్ నగర్ చిక్కడపల్లితోపాటు దిల్ సుఖ్ నగర్ రగిలిపోతున్నదని, ప్రభుత్వం నిరుద్యోగులను ఉక్కుపాదంతో అణచివేస్తున్నదని మండిపడ్డారు. నిరుద్యోగులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, ఓసారి మీరు కూడా దిల్ సుఖ్ నగర్ కు రావాలని కోరారు. ఈ రెండున్నరేళ్లలో నిరుద్యోగుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉన్నామని, తప్పకుండా దిల్ సుఖ్ నగర్ కు వస్తానని కేటీఆర్ హామీ ఇచ్చారు. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చిన రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు తీరని ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా కేంద్రం మెడలు వంచి కేసీఆర్ 95 శాతం లోకల్ రిజర్వేషన్ సాధించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భర్తీ చేసిన 65 వేల ఉద్యోగాలను కూడా తమ ఖాతాలో వేసుకునే నీచానికి ఈ ముఖ్యమంత్రి ఒడికట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే 20వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# డీఎస్పీ భీంరెడ్డి ఇంట ఏసీబీ సోదాలు!

తెలంగాణ బ్యూరో, సిరి న్యూస్:

డీఎస్పీ స్థాయిలో ఉన్న ఒక అధికారి ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించారనే పక్కా సమాచారంతో అవినీతి నిరోధక ఒకేసారి పలు చోట్ల దాడులు నిర్వహించారు. పటాన్‌చెరు మాజీ డీఎస్పీ ఎస్. భీమ్‌రెడ్డిని నివాసంలో గురువారం తెల్లవారుజామున 5 గంటల నుంచే ఏసీబీ అధికారులు ఏకకాలంలో 15 చోట్ల బృందాలుగా ఏర్పడి నిర్వహించిన దాడుల్లో భారీగా అక్రమ ఆస్తులకు సంబందించిన పత్రాలు లభించాయని తెలిసింది. హైదరాబాద్ రేంజ్ 1 ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీ ఖాన్ సారథ్యంలో జరిగిన దాడుల్లో భీమ్‌రెడ్డి నివాసాలు, ఆయన బంధువులు, అత్యంత ఆప్తులు, వ్యాపార భాగస్వాముల ఇళ్లు, ఫామ్‌హౌస్‌లు, కార్యాలయాలపై ఏకకాలంలో విచారణ జరిపారు. మొదటగా రంగారెడ్డి జిల్లా నార్సింగిలోని అత్యంత విలాసవంతమైన 'వేసెల్లా మెడోస్' గేటెడ్ కమ్యూనిటీలో ఉన్న రూ.8 కోట్ల విలువైన విల్లాను ఏసీబీ అధికారులు ముట్టడించారు. భీమ్‌రెడ్డి, ఆయన భార్య, కుటుంబ సభ్యులను ఒకే గదిలో ఉంచి, ఫోన్లను స్వాధీనం చేసుకుని ఇళ్లంతటా జల్లెడ పట్టారు.

**నేలపై వస్త్రం పరిచి లెక్కింపు..**

ఏసీబీ విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, సోదాల్లో కళ్లు చెదిరేలా ఆస్తులు బయటపడ్డాయి. భారీ ఎత్తున బంగారు ఆభరణాలు, కిలోల కొద్దీ వెండి వస్తువులు, కట్టల కొద్దీ నగదు లభ్యమయ్యాయి. హైదరాబాద్, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో బినామీల పేర్లతో కొనుగోలు చేసిన ఎకరాల వ్యవసాయ భూములు, ఖాళీ ప్లాట్లు, విలాసవంతమైన అపార్ట్‌మెంట్లు, వాణిజ్య సముదాయాల డాక్యుమెంట్లను సీజ్ చేశారు. పలు బ్యాంకు లాకర్లను కూడా హోల్డ్‌లో పెట్టారు.

**సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నుండి కోటీశ్వరుడి వరకు..**

సుదీర్ఘ కాలంగా కీలక ప్రాంతాల్లో పనిచేసిన భీంరెడ్డి అత్యంత ఖరీదైన ప్రాంతాలలో పనిచేసాడు.2011లో మియాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన కాలం నుంచే ఈయనపై పలు ఆరోపణలు ఉన్నాయి. ఆ తర్వాత 2022లో పటాన్‌చెరు డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. పారిశ్రామిక ప్రాంతమైన పటాన్‌చెరులో ల్యాండ్ సెటిల్‌మెంట్లు, మైనింగ్, ఇసుక అక్రమ రవాణాదారుల నుంచి, పలు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుంచి అధికారాన్ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలు వసూలు చేసినట్లు ఏసీబీకి పక్కాగా ఫిర్యాదులు అందాయి. పదోన్నతులు, లూప్‌హోల్ పోస్టింగ్‌ల కోసమే ఈ వసూళ్ల పర్వం సాగినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.

**ఎవరినీ వదిలిపెట్టేది లేదు: ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీ ఖాన్**

ఈ సోదాలపై ఏసీబీ డీఎస్పీ మాజీద్ అలీ ఖాన్ మీడియాతో మాట్లాడుతూ...ప్రభుత్వ ఉద్యోగిగా ఉంటూ అక్రమ మార్గాల్లో ఆదాయానికి మించి ఆస్తులు కూడబెడితే చట్టపరమైన చర్యలు తప్పవు. భీమ్‌రెడ్డి అక్రమాలపై మాకు పక్కా ఆధారాలు ఉన్నాయి. బ్యాంకు ఖాతాలు, లాకర్లను నిశితంగా పరిశీలిస్తున్నాం.

**ప్రాథమికంగా లభించిన ఆస్తులు ఇవే!**

అవినీతి ఆరోపణలపై అరెస్టైన డీఎస్పీ భీమ్‌రెడ్డి నివాసాలు, అనుబంధ ప్రాంతాల్లో అవినీతి నిరోధక శాఖ దాడుల్లో
ప్రాథమిక దర్యాప్తులో ఇప్పటివరకు సుమారు 20 ప్రాంతాల్లో స్థిర, చరాస్తులను గుర్తించినట్లు సమాచారం. ఏసీబీ వివరాల ప్రకారం, భీంరెడ్డి నివసిస్తున్న విల్లాలో 2కిలోల బంగారం, 20 కిలోల వెండి 40 లక్షల నగదు,గచ్చిబౌలి, నార్సింగిలో రెండు విల్లాలు, గచ్చిబౌలిలో జీ+2 నివాస భవనం, మరో ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్ ఉన్నట్లు గుర్తించారు. ల్యాంకో హిల్స్‌లో కుమార్తె పేరుపై సుమారు 500 గజాల కమర్షియల్ ఆస్తి, మణికొండ మర్రిచెట్టు సెంటర్‌లో దాదాపు 3 వేల గజాల్లో కమర్షియల్ కాంప్లెక్స్‌ను గుర్తించినట్లు వెల్లడించారు. ఆదేవిధంగా, తెల్లాపూర్‌లో రెండు రెసిడెన్షియల్ ప్లాట్లు, ప్రగతి రిసార్ట్స్ సమీపంలో 500 గజాల ఓపెన్ ప్లాట్, జహీరాబాద్‌లో మూడున్నర ఎకరాల వ్యవసాయ భూమి, కర్నాటకలో 44 ఎకరాల వ్యవసాయ భూమి, బెంగళూరులోని దేవనహళ్లిలో మరో ఎకరం స్థలం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నాగోల్‌లో కామినేని ఆస్పత్రి సమీపంలో ఒక ఫ్లాట్, పటాన్‌చెరులో సుమారు వెయ్యి గజాల విస్తీర్ణంలో రెండు ఓపెన్ ప్లాట్లు కూడా ఉన్నట్లు తెలిపారు. మోమిన్‌పేట్‌లో రెండు ఎకరాల విస్తీర్ణంలో ఫామ్‌హౌస్‌తో పాటు వెయ్యి గజాల స్థలంలో గెస్ట్‌హౌస్, ముచ్చింతల్ గ్రామంలో నాలుగున్నర ఎకరాల భూమి కూడా భీమ్‌రెడ్డి కుటుంబానికి అనుబంధంగా ఉన్నట్లు దర్యాప్తులో బయటపడినట్లు సమాచారం. అదనంగా ఒక మైనింగ్ కంపెనీలో రూ.75 లక్షల పెట్టుబడి భాగస్వామ్యం ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు వెల్లడించారు.

**కస్టడీలోకి డీఎస్పీ..**

ప్రస్తుతం డీఎస్పీ భీమ్‌రెడ్డిని ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకుని రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఇంత భారీ మొత్తంలో ఆస్తులు కూడబెట్టడం వెనుక రాజకీయ నాయకులు, లేదా పోలీస్ శాఖలోని ఇతర ఉన్నతాధికారుల హస్తం ఉందా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు. రాబోయే 24 గంటల్లో ఈ కేసులో మరికొందరు ప్రైవేట్ వ్యక్తులు, బినామీలను కూడా అరెస్ట్ చేసే అవకాశం ఉందని ఏసీబీ వర్గాలు భావిస్తున్నాయి. సోదాలు ఇంకా కొనసాగుతుండటంతో పోలీస్ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

**కొంపముంచనున్న డైరీ!**

ఏసీబీ దాడుల్లో భాగంగా డీఎస్పీ భీంరెడ్డి ఇంట్లో ఒక డైరీ లభించినట్టు తెలిసింది. ఇందులో బినామీ ఆస్తులకు సంబందించిన చిట్టా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. 15 మంది బినామీల పేరా ఆస్తులు ఉన్నట్టు ఆ ఆ డైరీ లో ఉన్నట్టు తెలుస్తోంది.

## బీఆర్ఎస్ చేసిన అప్పులపై చర్చకు సిద్ధమే

హైదరాబాద్, జూలై 2:

బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల వివరాలపై చర్చకు సిద్ధంగా ఉన్నట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత ప్రభుత్వం రూ.7.3 లక్షల కోట్ల అప్పులు చేసిందన్నారు. కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు కోసం రూ.74వేల కోట్ల అప్పు చేసిందన్నారు. తాను చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నా. తాము అప్పులు చేయలేదని కేసీఆర్ చెప్పాలి. నేను చెప్పింది అబద్ధమైతే రాజీనామా చేసేందుకు సిద్ధంగా ఉన్నా. కార్పొరేషన్ పేరుతో అప్పు చేసి కాళేశ్వరం కట్టామని చెబుతున్నారు. అది నిజమా కాదా చెప్పాలన్నారు. ఇలా అప్పులు చేసి, ఎలా తీరుస్తారో ఎందుకు చెప్పలేదన్నారు. ఆ అప్పులను రైతుల నుంచి వసూలు చేస్తారా? ఒక్కో రైతు నుంచి రూ.20 లక్షలు వసూలు చేస్తారా?మేం చేసిన ఆరోపణలపై కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదన్నారు. నా వద్ద ఉన్న రికార్డులు, కాగితాలు ఇస్తా.. చర్చకు రావాలి. మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ ఇంకా బుకాయిస్తున్నారు. బీఆర్ఎస్ చేసిన అప్పులను కేసీఆర్ స్వయంగా మీడియాకు చెప్పాలి. గత ప్రభుత్వం చేసిన అప్పులకు నెలకు రూ.6వేల కోట్ల వడ్డీ కడుతున్నామని జూపల్లి అన్నారు. మరోవైపు అప్పులపై చర్చించేందుకు తెలంగాణ భవన్‌కు వస్తానన్న మంత్రి జూపల్లి ఎందుకు రాలేదని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఆయన కోసం కేటీఆర్ వేచి చూస్తున్నారని అన్నారు. చర్చకు సవాల్ విసిరిన మంత్రులు తోక ముడిచి పారిపోయారని విమర్శించారు.

# స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లలో గంజాయి

హైదరాబాద్,జూలై 2 సిరి న్యూస్:

దేశవ్యాప్తంగా స్పీడ్ పోస్ట్ ద్వారా గంజాయి సరఫరా చేస్తున్న ముఠాను అరెస్ట్ చేశామని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. రైళ్లు, విమానాల ద్వారా వచ్చిన స్పీడ్ పోస్ట్ పార్సిళ్లకు స్కానింగ్ లేకపోవడంతో సరఫరా సులభమైందన్నారు. దీంతో ఇక పోస్టల్ పార్సిళ్లకు తప్పనిసరి స్కానింగ్ అమలు చేయాలని కేంద్ర శాఖలకు లేఖ రాయనున్నట్లు తెలిపారు.
ఎస్ఆర్ నగర్, గుడిమల్కపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పార్సిల్‌పై అనుమానం కలిగి దర్యాప్తు చేశామని, హైదరాబాద్‌కు వచ్చిన 2 పార్సిల్స్ ఫ్లైట్‌లోనే వచ్చాయన్నారు. నగరంలోని అన్ని కొరియర్ సంస్థలకు ప్రతి పార్సిల్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలని ఆదేశాలు జారీ చేస్తాన్నారు. అనుమానాస్పద పార్సిళ్లు వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.గురువారం మీడియాతో మాట్లాడుతూ అధికారులు, గుడిమల్కపూర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించి నిందితుల్ని అరెస్ట్ చేశారన్నారు. గంజాయిను స్పీడ్ పోస్ట్ ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారని, జార్ఖండ్‌కు చెందిన సత్యం మిశ్రాను అరెస్ట్ చేసినట్లు చెప్పారు. ఇంటర్ చదివిన సత్యం మిశ్రా పెయింట్ పని చేసి మానేశాడని, ఆ తర్వాత లారీ డ్రైవర్‌గా పనిచేశాడన్నారు. 2018లో గంజాయికి అలవాటు పడ్డ మిశ్రా రాహుల్ జై, సచిన్ మిశ్రా, సంతోష్‌తో సిండికేట్‌గా ఏర్పడి సొంత ఊరిలోనే గంజాయి పంట వేశాడని తెలిపారు. ఊరిలో చాలామందితో గంజాయి పంట పండించి కొనుగోలు చేసి కస్టమర్లకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. మరో నలుగురు నిందితులు పరారీలో ఉన్నారన్నారు. స్పీడ్ పోస్ట్, కొరియర్ సేవల ద్వారా 21 రాష్ట్రాలకు గంజాయి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్, ముంబై, చెన్నై, ఢిల్లీ, బెంగళూరు సహా పలు నగరాలకు గంజాయి సరఫరా చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు. పార్సిళ్లలో మందులు ఉన్నట్లు తప్పుడు డిక్లరేషన్ ఇచ్చి పోస్టల్ అధికారులను మోసగిస్తున్నారని.. ఇస్రీ బజార్, పుస్రో పోస్టాఫీసుల నుంచి స్పీడ్ పోస్ట్ ద్వారా పార్సిళ్లు బుక్ చేసినట్లు గుర్తించామన్నారు. వాట్సాప్, సోషల్ మీడియా ద్వారా ఆర్డర్లు తీసుకుని ఙఖఎ ద్వారా నగదు లావాదేవీలు జరిగేవన్నారు. రోజుకు 80 100 ఆర్డర్లు వస్తుండగా.. అందులో 8 నుంచి 10 వరకు స్పీడ్ పోస్ట్ పార్సిళ్ల ద్వారా గంజాయి పంపిణీ చేస్తున్నారన్నారు. ఒక్కో పార్సిల్‌లో 50 - 250 గ్రాముల గంజాయి ఉంచుతూ డెలివరీ చేస్తున్నారని.. ఒక్కో ప్యాకెట్ రూ.1,500 నుంచి రూ.8,000 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపారు. రోజుకు సుమారు రూ.1 లక్ష ఆదాయం లభించగాbw నెలకు రూ.30 లక్షల నుంచి రూ.35 లక్షలు, ఏడాదికి రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల టర్నోవర్ ఉందన్నారు. సరఫరాదారులు, కస్టమర్స్ మధ్య కోడ్స్ ద్వారా ఆన్‌లైన్ బుకింగ్ జరుగుతుందని తెలిపారు. వాట్సాప్‌లో వివిధ కోడ్స్ ద్వారా కస్టమర్స్ గంజాయి ఆర్డర్ చేస్తున్నారని అన్నారు. వచ్చిన డబ్బుతో నిందితులు బంగారం, లగ్జరీ వాహనాలు కొనుగోలు చేశారని సీపీ వెల్లడించారు. నిందితులు పలు బ్యాంక్ ఖాతాలు, ఐడీలతో మనీలాండరింగ్ చేసినట్లు గుర్తించామన్నారు.

# సెల్ఫ్ గోల్ కొట్టిన ప్రభుత్వం

- మాట తప్పిన జూపల్లి రాజీనామా చేయాలి
- గురుకుల టెండర్లలో అవకతవకలపై ఆధారాలతో మాట్లాడాం
- ఫోన్ చేస్తే మంత్రులు సమాధానం చెప్పలేదు
- ఒక శాఖపై మరో శాఖ కోర్టుకు వెళ్లే దుస్థితి
- మాజీ మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, జూలై 2 సిరి న్యూస్:**

'ఈ ప్రభుత్వం సవాళ్లు విసిరి చివరకు తోక ముడిచింది.. గోల్ కొడతామనుకుని సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారు. జూపల్లి కృష్ణారావు రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపిస్తూ తెలంగాణ భవన్‌కు వచ్చి సవాల్ విసిరారు.. కేటీఆర్, తాను తెలంగాణ భవన్‌లో ఉంటే చర్చకు రాలేద'ని హరీష్‌రావు విమర్శించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ చీమూ నెత్తురు ఉంటే, పాలమూరు పౌరుషం ఉంటే జూపల్లి రాజీనామా చేయాలన్నారు. నిన్న రూ.8 లక్షల కోట్ల అప్పు అన్నారు... ఈరోజు రూ.7 లక్షల కోట్ల అప్పు అంటున్నారు. జూపల్లి మాట తప్పారు.. రాజీనామా చేయాల్సిందేనన్నారు. సబ్జెక్ట్ లేకుండా, పస లేకుండా సవాల్ విసిరి చివరకు తోక ముడిచారు. అప్పులపై గతంలోనే అసెంబ్లీ సాక్షిగా తాము లెక్కలు చెప్పాం. తోక ముడిచింది మీరే. పోలీసులను పెట్టి చర్చను అడ్డుకున్నారు. గురుకుల టెండర్లలో అవకతవకలు జరిగాయని నేను, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, కొప్పుల ఈశ్వర్ ఆధారాలతో మాట్లాడాం. అడ్లూరి లక్ష్మణ్ మొదట ప్రెస్ క్లబ్‌కు వస్తానన్నారు. తర్వాత హరీశ్ రావే రావాలని షరతులు పెట్టారు. తాము సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌కు రావడానికి సిద్ధమైతే పోలీసులు అడ్డుకున్నారు. మమ్మల్ని గన్‌పార్క్‌కు కూడా రానివ్వలేదు. అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్‌లకు ఫోన్ చేస్తే ఫోన్ కూడా ఎత్తలేదు. టెండర్లలో అవినీతి జరిగిందని తేటతెల్లమైంది. కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్ లో కుర్చీలు ఏర్పాటు చేసినా చర్చకు రాలేదు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా లేదు. అవినీతి చేసినందుకే పోలీసులను అడ్డుపెట్టుకుని తప్పించుకుంది. అడ్లూరి లక్ష్మణ్ గారు పూటకో మాట మాట్లాడుతున్నారు. కాళేశ్వరం ఖర్చు 84 వేల కోట్లు అయితే, లక్ష కోట్ల అవినీతి అంటూ దుష్ప్రచారం చేశారు. మేము రూ.2,000 కోట్ల టెండర్లలో స్కాం జరిగిందంటే... మీరు ముందుగా రూ.687 కోట్లు, తర్వాత రూ.1,142 కోట్లు అన్నారు. గురుకుల కిరాణా టెండర్లు రూ.800 కోట్లకు పిలిచారు. పత్రికల్లో రూ.200 కోట్ల గోల్‌మాల్ జరిగిందని వచ్చింది. ఈ టెండర్ విధానంపై కొందరు కోర్టును ఆశ్రయించారు. మొదటి నుంచే పిల్లలు తినే ఆహారం, గుడ్ల కొనుగోళ్లలో కూడా స్కాం జరిగిందని చెబుతున్నాం. పామాయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, గరం మసాలా వంటి వస్తువులను అధిక ధరలకు కొనుగోలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 2017లో చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు జీవో తీసుకొచ్చింది. పోలీసు, పాఠశాల, గురుకుల యూనిఫాంల ఆర్డర్లు టెస్కోకే ఇవ్వాలనే నిబంధన ఉండేది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను ఉల్లంఘించి పెద్ద కాంట్రాక్టర్లకు టెండర్లు ఇచ్చింది. దీనిపై కోర్టుకు వెళ్తే చేనేత కార్మికుల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని ఆర్డర్లు ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలు చేయాలని న్యాయమూర్తి నందా ఆదేశించారు. అయినా అమలు చేయకపోవడంతో వీరాంజనేయ హ్యాండ్‌లూమ్ సొసైటీ మళ్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో కూడా హైకోర్టు చేనేత కార్మికుల జీవనోపాధిపై దెబ్బ కొట్టొద్దని స్పష్టం చేసింది. కమిషన్ల కోసం ప్రభుత్వం ఇప్పటికే ఇచ్చిన ఆర్డర్లను వెనక్కి తీసుకుంది. ఆర్డర్లను రద్దు చేసిన చర్య తప్పని హైకోర్టు వ్యాఖ్యానించింది. కొండా సురేఖ కూడా ముఖ్యమంత్రికి లేఖ రాశారు. వేలాది చేనేత కార్మికులు రోడ్డున పడతారని లేఖలో పేర్కొన్నారు. దయాపూర్వక పరిశీలన కోరినా ప్రభుత్వం పట్టించుకోలేదు. రేవంత్ రెడ్డికి గుజరాత్ దళారులపై ఉన్న దయ.. చేనేత కార్మికులపై లేదు.. "మఫత్‌లాల్ ముద్దు.. చేనేత వద్దు" అన్నదే ప్రభుత్వ వైఖరి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో జీవో నెం.110 తీసుకొచ్చింది. ఆ జీవో ప్రకారం బట్టలు, బూట్ల కొనుగోళ్లు లిడ్‌క్యాప్ ద్వారా జరగాలి. ఒక శాఖ మరో శాఖపై కోర్టుకు వెళ్లే పరిస్థితి ఏర్పడింది. ఇదే స్కాంకు నిదర్శనం. లిడ్‌క్యాప్ నుంచి ఆర్డర్లు లాక్కొని దళిత బిడ్డలను మోసం చేశారు. కేసీఆర్ హయాంలో మాకే ఆర్డర్లు ఇచ్చేవారని లిడ్‌క్యాప్ లేఖ రాసింది. అలాంటప్పుడు స్కాం జరగలేదని అడ్లూరి లక్ష్మణ్ గారు ఎలా చెబుతారు? బీఆర్ఎస్ మద్దతుతోనే మీరు జడ్పీ చైర్మన్ అయ్యారు. శ్రీధర్ బాబుకు కూడా లిడ్‌క్యాప్ లేఖ రాసింది. పీఎంయూ చైర్మన్‌కూ లేఖ రాసి దళిత బిడ్డల నోరు కొట్టొద్దని విజ్ఞప్తి చేసింది. ప్రభుత్వం ఇచ్చిన జీవోను తుంగలో తొక్కింది. దళిత మంత్రి, శ్రీధర్ బాబు, పీఎంయూ చైర్మన్ పట్టించుకోలేదు. గుజరాత్ దళారులకు ఆర్డర్లు కట్టబెట్టారు. చివరకు దళిత బిడ్డలు హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చింది. హైకోర్టు చెప్పిన తర్వాతే 10 శాతం ఆర్డర్లు ఇచ్చారు. చెప్పుడేమో ఘనం.. చేతలేమో శూన్యం. చేవెళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీ, ఎస్టీలకు టెండర్లు, ప్రొక్యూర్‌మెంట్‌లో రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి మోసం చేశారు. మీ ఎస్సీ, ఎస్టీ చేవెళ్ల డిక్లరేషన్ కాకి ఎత్తుకుపోయిందా? కేసీఆర్ వైన్ షాపులు, ఇరిగేషన్, ఆసుపత్రుల టెండర్లలో రిజర్వేషన్లు కల్పించారు.. మరి మీరు చర్చకు ఎందుకు రావడం లేదు? నోట్‌బుక్స్ కొనుగోళ్లలో రూ.150 కోట్ల కమిషన్ కోసం వాటర్‌మార్క్ నిబంధన పెట్టారు. మేము బయటపెట్టడంతో టెండర్లు రద్దు చేశారు. ఇప్పటికీ పాఠశాలలకు నోట్‌బుక్స్ అందలేదు. సీఎం, ఐఏఎస్ అధికారుల పిల్లలు కూడా నోట్‌బుక్స్ లేకుండా పాఠశాలలకు వెళ్తారా? మీ వల్ల పిల్లల చదువులు దెబ్బతింటున్నాయి. ఈ ప్రశ్న అడగడం తప్పా? ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ గట్టిగా ప్రశ్నిస్తున్నారని ఆయన భార్య లక్ష్మీభాయిని బదిలీ చేశారు. శ్రీధర్ బాబు సతీమణి మా ప్రభుత్వంలో పనిచేశారు.. మేము ఇలా చేశామా? ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ గారి భద్రతను తగ్గించారు. రిటైర్ అయ్యే ఏడాది ముందు ఆయన భార్యను ఉద్దేశపూర్వకంగా బదిలీ చేశారు. గురుకులాల్లో చదివే 6 లక్షల మంది పిల్లల కోసం, ఎస్సీ, ఎస్టీ బిడ్డల భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పోరాటం చేస్తుందన్నారు.

# పోలీస్ శాఖ కీలక నిర్ణయం

- మాజీ డీజీపీలకు బుల్లెట్‌ప్రూఫ్ వాహనాల తొలగింపు

**హైదరాబాద్,జూలై 2 సిరి న్యూస్:**




తెలంగాణ పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మాజీ డీజీపీలతో పాటు ప్రస్తుతం కీలక పోస్ట్‌లలో ఉన్న పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయంతో మాజీ పోలీస్ అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగించనున్నారు. 20 మంది మాజీ పోలీస్ ఉన్నతాధికారులతోపాటు ప్రస్తుత అధికారులకు బుల్లెట్ వాహనాలు తీసివేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మాజీ డీజీపీలు స్వరజిత్ సేన్, ఏకే ఖాన్, ఏకే మహంతి, దినేష్ రెడ్డి, జితేందర్, మహేందర్ రెడ్డి, అనురాగ్ శర్మ, పూర్ణచంద్రరావు, కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి, నవీన్ ఛంద్, డానియల్, వెంకట్రామిరెడ్డి, స్టీఫెన్ రవీంద్ర, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, డీటి నాయక్, ఉమేష్‌షరీఫ్, రవి గుప్తా. ఇంటెలిజెన్స్ చీఫ్ విజయ కుమార్ మొదలైన అధికారులకు బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధికారులతో పాటు ప్రస్తుత అధికారులకు కూడా ఈ నిర్ణయం వర్తించేలా ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ లకు బులెట్ ప్రూఫ్ వాహనాలను తీసివేశారు. మాజీ డీజీపీలకు ఉన్న ఎస్కార్ట్ వాహనాలను సైతం తీసివేసింది పోలీస్ శాఖ.పలువురు రాజకీయ నేతలతో పాటు పోలీసు అధికారులకు ఉన్న గన్‌మెన్‌ల సంఖ్య తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. చాలావరకు వన్ ప్లస్ వన్ గన్ మెన్‌లకే పరిమితం చేసింది. నక్సల్స్ ప్రభావం పూర్తిగా తొలగిపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వానికి భారీగా ఆదా కానుంది.




## 2వేల అదనపు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

**హైదరాబాద్, జూలై 2 సిరి న్యూస్ :**

ఏజెన్సీ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో అదనంగా రెండు వేల ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆదివాసీ గిరిజన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరారు. సచివాలయంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఆదివాసి, గిరిజన శాసనసభ్యులు పలు అంశాలపై వినతి పత్రాలు అందించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతోపాటు ఇందిర గిరి జల వికాస పథకం అమలు చేయాలని, గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు ఉన్నతీకరించాలని, ఐటీడీఏలను మరింత బలోపేతం చేయాలని కోరారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలలో అశ్వరావుపేట, పినపాక, ఇల్లందు, భద్రాచలం, ఖానాపూర్ శాసన సభ్యులు జారే ఆదినారాయణ, పాయం వెంకటేశ్వర్లు, కోరం కనకయ్య, తెల్లం వెంకటరావు, వెడ్మ బొజ్జు ఉన్నారు. వీరితోపాటు మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్, అజారుద్దీన్‌లు కూడా ఉన్నారు.

# ఖమ్మం విజయ పాల డెయిరీకి ఇడుపు కాయితం!

- లాభాల్లో నడుస్తున్న పాల ప్యాకింగ్ ప్లాంటును మూసేయాల్సిన అవసరమేంటి?
- ప్రైవేటు డెయిరీలకు కట్టబెట్టే కుట్ర దాగుందన్న అనుమానాలు

**ఖమ్మం, జూలై 1 సిరి న్యూస్ :**




ఇడుపు కాయితం.. ఈ పేరు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. భర్త, భార్య విడిపోవడానికి రాసుకునే అంగీకార పత్రమే ఇడుపు కాయితం. ఇప్పుడు ఈ ప్రస్తావన ఎందుకంటే యాభై ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఖమ్మం ప్రభుత్వ పాడి పరిశ్రమ (విజయ డెయిరీ) ఇక్కడ నుంచి విడిపోయే పరిస్థితి నెలకొంది. ఇక అసలు విషయానికి వస్తే.. జిల్లా కేంద్రం అయిన ఖమ్మం నగరంలో ఇందిరా నగర్ లో ఏర్పాటు చేసిన పాల డెయిరీ మనుగడ ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. పాడి రైతుల సంక్షేమం, పాడి పరిశ్రమాభివృద్ధికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పాలకులు ఒక వైపు ప్రకటిస్తుండగా మరో వైపు ఇక్కడి డెయిరీని మూసివేసే దిశగా తెరవెనుక సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం వేగంగా అడుగులు వేస్తోంది. లాభాల బాటలో నడుస్తున్న పాల ప్యాకింగ్ ప్లాంటును ఆకస్మాత్తుగా మూసివేసి వరంగల్ కు తరలించేందుకు జరుగుతున్న ప్రయత్నాలు ఉమ్మడి ఖమ్మం వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి.

**రోడ్డున పడనున్న పాడి రైతులు**

పాల కేంద్రం మూసివేత కేవలం ఒక ప్లాంట్ కు సంబంధించిన విషయం కాదు. దశాబ్దాలుగా ఈ డెయిరీని నమ్ముకుని పాల ఉత్పత్తి చేస్తున్న సుమారు 12 వేల మంది రైతుల జీవనోపాధికి సంబంధించినది. పాల ప్యాకింగ్ యూనిట్ ఇక్కడి నుంచి తరలిపోతే పాల సేకరణపై తీవ్ర ప్రభావం పడుతుంది. ఈ డెయిరీపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి బతుకుతున్న వందలాది మంది కార్మికులు, ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా మారనుంది. మరో వైపు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రభుత్వ హాస్టళ్లకు ఖమ్మం కేంద్రం నుంచే పాలు అతి కష్టంగా సరఫరా అవుతున్న పరిస్థితి ఉంది. అలాంటిది వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న వరంగల్ నుంచి రోజూ హాస్టళ్లకు పాలు సకాలంలో ఎలా సరఫరా చేస్తారనేది ప్రశ్న తలెత్తుతోంది. ఈ నిర్ణయంతో విద్యార్థుల్లో సైతం ఆందోళన వ్యక్తమవుతోంది. వరంగల్ నుంచి పాల ప్యాకెట్లు తెప్పించి సరఫరా చేసే క్రమంలో రవాణా భారం, జాప్యం భరించలేక డిస్ట్రిబ్యూటర్లు చేతులెత్తేస్తే క్రమంగా ఆ సరఫరా కాంట్రాక్టులను ప్రైవేట్ డెయిరీలకు కట్టబెట్టే భారీ కుట్ర జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.

**అసలు కథ భూముల చుట్టేనా?**

డెయిరీ మూసివేత వెనుక ప్రధాన కారణం ఖమ్మం నగర నడిబొడ్డున ఉన్న వందల కోట్ల విలువైన విజయ డెయిరీ భూములే అన్న అనుమానాలు బలంగా వ్యక్తమవుతున్నాయి. గతంలో పనిచేసిన ఒక ఎమ్మార్వో విజయ డెయిరీ భూములను ఖాళీగా ఉన్న భూములుగా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడం వెనుక పెద్ద ఎత్తుగడ ఉందనే విమర్శలు ఉన్నాయి. ఇటీవలే హైదరాబాద్ లాలాగూడలోని వేల కోట్ల విలువైన 35 ఎకరాల భూమిని అమెజాన్ సంస్థకు లీజుకు ఇచ్చినట్లు వస్తున్న వార్తలు ఈ అనుమానాలకు మరింత బలంచేకూరుస్తున్నాయి. హైదరాబాద్ తరహాలోనే ఖమ్మం డెయిరీ ఆస్తులను సైతం కార్పొరేట్ సంస్థలకు లేదా రియల్ ఎస్టేట్ బడాబాబులకు కట్టబెట్టేందుకే ప్లాంట్ ను ఖాళీ చేయిస్తున్నారా అన్న సందేహాలు స్థానికుల్లో వ్యక్తమవుతున్నాయి. విజయ డెయిరీ ఆస్తుల పరిరక్షణలో ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనిపిస్తోంది. భద్రాచలం నడిబొడ్డున ఉన్న సుమారు ఆరు ఎకరాల విజయ డెయిరీ భూములు ఇప్పటికే అక్రమార్కుల చేతుల్లోకి వెళ్లినా ప్రభుత్వం గానీ, అధికారులుగానీ పట్టించుకున్న పాపాన పోలేదు. మరోవైపు యాభై ఏళ్ల చరిత్ర కలిగిన విజయ డెయిరీ సంస్థకు చెందిన మిల్క్ ప్రొడక్ట్స్ (పాల ఆధారిత ఉత్పత్తులు) తయారీ వ్యవస్థను జనగామలోని ఓ ప్రైవేట్ 'శక్తి డెయిరీ'కి అప్పగించడం చూస్తుంటే ప్రభుత్వరంగ సంస్థను క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారనేది స్పష్టమవుతోంది. ప్యాకింగ్ యంత్రాలు పాతబడిన కారణంగానే ఖమ్మం ప్లాంటును మూసివేస్తున్నామని, ఇకనుంచి వరంగల్ ప్లాంట్ నుంచి ఖమ్మం జిల్లాకు పాల ప్యాకెట్లు సరఫరా చేస్తాం అని అధికారులు పేర్కొంటున్నారు. కానీ, ఇక్కడే అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. వాస్తవానికి ఖమ్మం ప్యాకింగ్ ప్లాంట్ కన్నా వరంగల్ ప్లాంట్ ఎన్నో ఏళ్లు పాతది. కొత్త యంత్రాలు కొనుగోలు చేసి లాభాల్లో ఉన్న ఖమ్మం ప్లాంట్ ను ఆధునికీకరించాల్సిందిపోయి పాత యంత్రాలు ఉన్న వరంగల్ కు ప్యాకింగ్ ను తరలించడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇతర జిల్లాల డెయిరీలతో పోలిస్తే ఎంతో మెరుగ్గా, లాభాల్లో నడుస్తున్న ఖమ్మం డెయిరీని కాపాడుకోవాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులు, ముగ్గురు మంత్రులపై ఉందని ప్రజల నుంచి డిమాండ్లు వస్తున్నాయి. ప్రధానంగా వ్యవసాయ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న పాల ఆధారిత ఉత్పత్తులు ప్లాంట్ మూసివేతపై బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేసిన విషయం విదితమే. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఖమ్మం ప్లాంట్ మూసివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, అవసరమైన నిధులు మంజూరు చేసి ఇక్కడే నూతన యంత్రాలను ఏర్పాటు చేయాలని పాడి రైతులు, కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# గన్‌పార్క్ వేదికగా కాంగ్రెస్–బీఆర్ఎస్ రాజకీయ పోరు

మొదటిపేజీ తరువాయి

చెప్పారు. హరీశ్‌రావు గన్‌పార్క్‌కు వస్తానంటే తాను కూడా అక్కడికే వస్తానని ప్రకటించారు. కేటీఆర్, హరీశ్‌రావు ఇద్దరూ కలిసి వస్తే ప్రజల ముందే అన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తానని వ్యాఖ్యానించారు.

**పోలీసుల అడ్డగింత.. అరెస్టులు**

తెలంగాణ భవన్ నుంచి ఆధారాలతో గన్‌పార్క్‌కు బయల్దేరిన హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట చోటుచేసుకుంది. కొద్దిసేపు తెలంగాణ భవన్ పరిసరాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకుని కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

**భారీ భద్రత**

గన్‌పార్క్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. మరోవైపు తెలంగాణ భవన్‌లో చర్చ కోసం మంత్రి జూపల్లి కృష్ణారావు పేరుతో ప్రత్యేకంగా కుర్చీ ఏర్పాటు చేయడం రాజకీయంగా ఆసక్తి రేకెత్తించింది. రాష్ట్ర అప్పుల అంశంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.

# అల్పాహారంతోపాటు మధ్యాహ్న భోజనం

**హైదరాబాద్, జూలై 2 సిరి న్యూస్:**

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులతోపాటు ఉపాధ్యాయులు, సిబ్బందికి అల్పాహారంతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలని ముఖ్యమంత్రి మంత్రిమండలి సమావేశం నిర్ణయించింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ పాఠశాలలు, కాలేజీల్లో విద్యార్థులతోపాటు రాష్ట్రంలోని లక్షా 50 వేల మంది ఉపాధ్యాయులు, లెక్చరర్లు, సిబ్బందికి కూడా ఈ పథకం అమలు చేయాలని సమావేశం తీర్మానించింది. వీబీజీ రామ్‌జీ పథకంపై రాష్ట్రాలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా పథకాన్ని కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో ఈ అంశంపై సుప్రీంకోర్టును ఆశ్రయించాలని మంత్రివర్గ సమావేశం భావించింది. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల గురించి మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మీడియాకు వెల్లడించారు. కూలీలకు ఉపాధి భద్రత కల్పించాలన్న లక్ష్యంతో 2006లో యూపీఏ ప్రభుత్వ హయాంలో తెచ్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వీబీజీ రామ్‌జీ పథకంపై గతంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలోని మంత్రివర్గ ఉపసంఘం నివేదికపై సమావేశం సుదీర్ఘంగా చర్చించినట్టు వారు తెలిపారు. నిరుపేదల హక్కులను హరించే విధంగా ఉన్న వీబీజీ రామ్‌జీ పథకాన్ని వ్యతిరేకిస్తూ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా యధాతథంగా అమలు చేస్తోందన్నారు. గత్యంతరం లేని, అనివార్య పరిస్థితుల నేపథ్యంలో ఉపాధి హామీ కూలీలకు నష్టం జరగొద్దని ఆ పథకాన్ని రాష్ట్రంలో కూడా అమలు చేయాలని భావించినట్టు చెప్పారు. కొత్తగా అందుబాటులోకి వస్తున్న టిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌లో భారీ ఎత్తున ఉద్యోగ నియామకాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. సనత్‌నగర్, ఎల్‌బీ నగర్, అల్వాల్ టిమ్స్‌తోపాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో డాక్టర్లు, వైద్య సిబ్బంది నియామకానికి 6,278 పోస్టులు మంజూరు చేసింది. ఈ హాస్పిటల్స్‌ను నిమ్స్ తరహాలో అభివృద్ధి చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఇక్కడ అందించే వైద్య సేవలకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఎలఓసీలు జారీ చేయాలని నిర్ణయించారు. హైదరాబాద్ మూసీ రివర్‌ఫ్రంట్ ప్రాజెక్టులో భాగంగా ఫేజ్ 1లో గాంధీ సరోవర్ వరకు 21 కి.మీ మేరకు పూర్తి చేయడానికి మంత్రిమండలి పరిపాలనా అనుమతులను మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి త్వరలోనే టెండర్ ప్రక్రియ ప్రారంభిస్తామని, ఫేజ్ 1 ప్రాజెక్టు అభివృద్ధి కోసం రూ.7,345 కోట్లు మంజూరు చేస్తూ కేబినె□ట్ ఆమోదం తెలిపినట్టు మంత్రులు పేర్కొన్నారు.

# గురుకులాల టెండర్ల అవినీతిపై చర్చకు సిద్ధం

**హైదరాబాద్, జూలై 2 సిరి న్యూస్:**

గురుకులాల టెండర్లలో అవినీతిపై చర్చించేందుకు తాము సిద్ధమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బీఆరఎస్ సవాల్‌తో మంత్రులు గన్‌పార్క్ వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా పొన్నం వి□డియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి అసెంబ్లీలో హరీశ్‌రావు చర్చకు రావాలని సవాల్ చేశారు. తాము ప్రెస్‌క్లబ్‌కు కూడా వస్తామని, కానీ రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన వ్యక్తులు చర్చకు రావాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు ఈరోజు 12 గంటల్లోగా గన్‌పార్క్ దగ్గరకు రావాలన్నారు. మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు వస్తే తాము ఎక్కడైనా చర్చకు వస్తామని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో లాగా కడప కాంట్రాక్టర్లకు తమ ప్రభుత్వం టెండర్లు ఇవ్వలేదని తేల్చిచెప్పారు. తాము పారదర్శకంగా గురుకులాల టెండర్లు జరగాలని చూశామన్నారు. 'గురుకులాల టెండర్ కోసం ముందుకు వచ్చిన కాంట్రాక్టర్ మాకేమైనా చుట్టమా.. టెండర్లలో అసలు అవినీతి జరిగింది రూ.2 వేల కోట్లా.. రూ.5వేల కోట్లా.. బీఆరఎస్ నేతలు ఏది పడితే అది మాట్లాడుతున్నారు.. ఆధారాలతో రండి.. మేము చర్చకు సిద్ధం.. మేము అవినీతి చేసినట్లు నిరూపిస్తే ముగ్గురు మంత్రులం గన్‌పార్క్ దగ్గర ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాం.. మేము పిరికివాళ్లం కాదు.. ఎవరితో పడితే వారితో చర్చకు రాము.. మాజీ సీఎం కేసీఆర్ గులాబీ పార్టీ నేతలను అదుపులో పెట్టుకోవాలి.. లేదంటే కేసీఆర్‌కు చెడ్డపేరు వస్తుంది.. బీఆరఎస్ నేత ఆరఎస్ ప్రవీణ్ కుమార్ ఏ విషయమైనా మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా మాట్లాడాలి.. ఆయన అవినీతి చేసి ఉండొచ్చు.. ఆరఎస్పీకి మేం సమాధానం చెప్పం.. తమ జోలికి వచ్చి ప్రవీణ్ ఇబ్బందిపడొద్ద'ని మంత్రి పొన్నం హెచ్చరించారు.

**బీఆరఎస్ నేతలే రాకుండా పారిపోయారు : ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం**

కాంగ్రెస్ మంత్రులకు దమ్ము, ధైర్యం ఉందని, అందుకే వారు బహిరంగ చర్చకు ముందుకు వచ్చారని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. మంత్రులు పూర్తిగా, పారదర్శకంగా పనిచేస్తున్నారని తెలిపారు. గన్‌పార్క్ వద్ద ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. తప్పు చేయలేదనే నమ్మకంతోనే ప్రజల ముందుకొచ్చి మంత్రులు చర్చకు సిద్ధమయ్యారని చెప్పారు. అలాగే హరీశ్‌రావు అండ్ కో చర్చకు రావాలని కోరితే వారు తప్పించుకుంటున్నారని విమర్శించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి విమర్శలనైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. గురుకులాలపై వచ్చిన ఆరోపణలకు సమాధానం చెప్పేందుకు మంత్రులు ముందుకొచ్చారని దానం పేర్కొన్నారు.



# కొంపల్లి 288 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన ఆదిరెడ్డి మోహన్ రెడ్డి.

**కొంపల్లి.జులై.02(సిరి న్యూస్).**



కొంపల్లి గ్రామా పంచాయతీ నుండి మొదలుకొని మున్సిపాలిటీ దానిత రువాత ప్రస్తుతం డివిజన్ గ ఏర్పడి తరువాత మున్సిపాలిటీ ఉన్నప్పుడు అప్పటి కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులుగా బైరి ప్రశాంత్ గౌడ్ పార్టీ కార్యక్రమాలను తన భుజాలపై వేసుకొని ముందుకు కొన సాగించారు.డివిజన్ గ ఏర్పడిన తరువాత ప్రస్తుతం ఆదిరెడ్డి మోహన్ రెడ్డిని నియమిస్తూ గురువారం నాడు అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ సహకారంతో 24 డివిజన్ లకు అధ్యక్షులను నియమించారు.ఎన్నికైన మోహన్ రెడ్డి పలువురికి ధన్యవాదాలు తెలిపారు.రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ మరింత బలోపేతం కోసం కృషి చేస్తామని వారన్నారు.

# దూలపల్లి 289 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన బైరి శివకుమార్ గౌడ్.

**కొంపల్లి.జులై.02(సిరి న్యూస్).**



కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటి వరకు కొనసాగిన దూలపల్లి గ్రామం ప్రస్తుతం 289 డివిజన్ గ ఏర్పడిన తరువాత ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులుగా నియమిస్తూ గురువారం నాడు అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది.టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్.డిసిసి అధ్యక్షులు వజ్రేష్ యాదవ్ సహకారంతో 24 డివిజన్ లకు అధ్యక్షులను నియమించారు.ఎన్నికైన శివకుమార్ పలువురికి ధన్యవాదాలు తెలిపారు.రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ మరింత బలోపేతం కోసం కృషి చేస్తామని వారన్నారు.

# ప్రజా సమస్యలపై మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్ ప్రత్యేక దృష్టి..

- డ్రైనేజీ, వర్షపు నీటి సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చ



**రామచంద్రపురం, జూలై 2 (సిరి న్యూస్):**

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మాజీ కార్పొరేటర్ పుష్ప నగేష్ రామచంద్రపురం డివిజన్ పరిధిలోని మయూరి నగర్, శ్రీ సాయి నగర్ కాలనీల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా మయూరి నగర్ కాలనీలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం సమీపంలో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు. సమస్య తీవ్రతను తెలుసుకున్న అనంతరం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.అనంతరం శ్రీ సాయి నగర్ కాలనీలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు కారణంగా వర్షపు నీరు పక్క వీధుల్లోకి చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానికులు ఆమె దృష్టికి తీసుకురాగా, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పుష్ప నగేష్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.

# నేడు మిషన్ భగీరథ నీటి సరఫరా బంద్.

**9మండలాలు...3మున్సిపాలిటీల్లో సర ఫరాకు అంతరాయం...**

**మెయిన్ పైపులైన్ లీకేజీ**

**జోగిపేట, జూలై 02 (సిరి న్యూస్):**

మిషన్ భగీరథ తాగునీటి మెయిన్ పైపులైన్ లీకేజీ కారణంగా తాగునీటి సరఫరాను నిలిపివేసినట్లు అందోలు–జోగిపేట మున్సిపల్ చైర్మన్ ఎస్.కృష్ణారెడ్డి, కమిషనర్ తిరుపతి లు గురువారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేటలోని 90ఎంఎల్‌డీ డబ్ల్యూటీపీ నుంచి రాయిపహాడ్ 1200కేఎల్ ఓహెచ్‌బీఆర్‌కు వెళ్లే 1100ఎంఎం డీఐ ట్రంక్ మెయిన్ పైపులైన్ లీకేజీ కారణంగా వాటికి మరమ్మత్తులను చేపట్టాల్సి ఉన్న నేపథ్యంలో నీటి సరఫరాను నిలిపివేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ పైపులైన్ లీకేజీతో అందోలు–జోగిపేట, మెదక్, రామయంపేట మున్సిపాలిటీలతో పాటు మెదక్ నియోజకవర్గంలోని పాపన్నపేట్, మెదక్, హవేలీ ఘనపూర్, రామయంపేట్, నిజాంపేట్, శంకరంపేట–ఆర్, నర్సింగ్, అందోల్ నియోజకవర్గ పరిధిలోని అల్లాదుర్గం, టేక్మాల్ మండలాలకు నీటి సరఫరా జరగదని వారు తెలిపారు. కావున ఆయా మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు స్థానికంగా ఉన్న బోరు వాటర్‌ను వినియోగించుకోవాలని వారు కోరారు. పైపులైన్ మరమ్మత్తులను చేపట్టిన తర్వాత నీటి సరఫరాకు ఏలాంటి ఇబ్బందులేకుండా యధాస్థితికి తీసుకొచ్చిన తర్వాత నీటి సరఫరా జరిగే సమయాన్ని వెల్లడిస్తామని వారు తెలిపారు.

# జిల్లా చరిత్రలో రికార్డు స్థాయి ధాన్యం కొనుగోలు

- జిల్లాలో జొన్నలు కొనుగోలు చేస్తాం.
- ధాన్యం కొనుగోళ్లలో మీడియా పాత్ర అమోఘం. మీడియా సూచనలు, సలహాలు పాటించాం.
- ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే లక్ష మెట్రిక్ టన్నులు అత్యధికంగా దిగుబడులు
- జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ.
- 101,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ.



- రైతుల అకౌంట్లలో రూ 1005.66 కోట్ల రూపాయలు జమ.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**మెదక్,జూలై,02(సిరి న్యూస్)**

జిల్లాలో సంపూర్ణంగా వరి ధాన్యం కొనుగోలు విజయవంతంగా పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ అన్నారు.గురువారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు విజయవంతంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ..మెదక్ జిల్లా చరిత్రలో జిల్లాలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేశామన్నారు. సంపూర్ణంగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేశామన్నారు. ఈ ఏడాది యాసంగిలో గతంలో కంటే 1.08 లక్షల మెట్రిక్ టన్నులు అత్యధికంగా రైతులు దిగుబడులు పండించారని,జిల్లాలో 4,28,361 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ పూర్తి అయిందన్నారు.1,01,752 మంది రైతుల నుంచి ధాన్యం సేకరణ చేసి, రైతుల అకౌంట్లలో రూ.1005.66 కోట్ల రూపాయలు జమ చేశామన్నారు.ఏప్రిల్ 08 న ప్రారంభమైన ధాన్యం కొనుగోళ్లు జూన్ 27వ తేదికి పూర్తి చేశామన్నారు.జిల్లాలో మొత్తం 533 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ –305, ఐకేపీ–185, డీసీఎంఎస్– 43 కేంద్రాల్లో కొనుగోలు జరిపామన్నారు.

## జొన్నలు కొనుగోలు చేస్తాం

జిల్లాలో జొన్న రైతులు ఎలాంటి ఆందోళన గురి కావద్దని, జొన్నల కొనుగోళ్ల గురించి సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మొద్దని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు. శుభ్రంగా ఉన్న జొన్నల్ని కొనడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3609 ముందు రైతుల నుండి 6347 మెట్రిక్ టన్నుల జొన్నలను కొనుగోలు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానందం, సివిల్ సప్లై మేనేజర్ జగదీష్ ,జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్ రావు, డిపిఆర్ఓ రామచంద్ర రాజు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# 16వ వార్డు లో స్పెషల్ డ్రైవ్

**తూప్రాన్ జులై 2 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపల్ 16వ వార్డు లో గురువారం స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమం లో భాగంగా16 వార్డు కౌన్సిలర్ బొడ్డు జ్యోత్స్న వేణు మాట్లాడుతూ వార్డులో పేరుకు పోయిన ముళ్ళ పొదల చెత్తను తొలగించి అండర్ డ్రైనేజీ మాన్హోల్స్ క్లీన్ చేపిస్తూ వర్షపు నీరు నిలవకుండా కాలువలను వీధిలైట్లు మరమ్మతులు చేయించి వార్డులోని ప్రజలతో మాట్లాడి వార్డులో అత్యవసర సమస్యలను గుర్తించి సంబధిత మున్సిపల్ అధికారులతో మాట్లాడి తక్షణం పరిష్కరించడం జరిగిందని వర్షా కాలం మొదలైంది కనుక ప్రజలందరూ సహకరించి మీ పరిసరాలు శుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని రోజుల తరబడి మురికి నీరు నిలువ ఉండ కుండ చూసుకోవాలని దోమల ద్వారా అనేకరకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంటుంది కాబట్టి ప్రజలు అప్రమత్తంగా వుండాలని సూచించారు వార్డు ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు ఉన్న వెంటనే తమకు తెలియజేయాలని 16వ వార్డు కౌన్సిలర్ బొడ్డు జ్యోత్స్న వేణు కోరారు మున్సిపల్ కార్మికులతో కలిసి వార్డులో భోజనాలు చేసిన



వార్డు కౌన్సిలర్ బొడ్డు జ్యోత్స్న వేణు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రమేష్ కుమార్ మున్సిపల్ అధికారులు సిబ్బంది మధు ఇర్ఫాన్ పాల్గొన్నారు

# ఆపదలో ఉన్న కుటుంబానికి భరోసాగా ఆర్‌కే ఫౌండేషన్..

- డయాలసిస్ బాధితుడికి రూ.20 వేల సాయం చేసిన కాల్వగడ్డ రాజ్‌కుమార్

**పటాన్‌చెరు, జూలై 2 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని ముత్తంగి డివిజన్ పరిధిలోని పోచారం గ్రామంలో నిర్వహించిన 'ఎస్ఐఆర్' కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్ కాల్వగడ్డ రాజ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, స్థానిక నాయకులతో కలిసి కార్యక్రమాన్ని పరిశీలించిన ఆయన, గ్రామంలోని సమస్యలు, ప్రజల అవసరాలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు.కార్యక్రమం అనంతరం పోచారం గ్రామానికి చెందిన దప్పు మల్లేష్ గత కొంతకాలంగా తీవ్ర కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చికిత్స



పొందుతున్న విషయం స్థానిక నాయకులు రాజ్‌కుమార్ దృష్టికి తీసుకురాగా, వెంటనే ఆయన మల్లేష్ నివాసానికి చేరుకుని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైద్య చికిత్సకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబానికి తక్షణ సాయంగా రూ.20 వేల నగదును అందజేసి అండగా నిలిచారు.ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ, ప్రజా సేవే ఆర్‌కే ఫౌండేషన్ ప్రధాన ధ్యేయమని అన్నారు. ముత్తంగి డివిజన్‌లోని ఏ నిరుపేద కుటుంబానికి ఆపద వచ్చినా ముందుండి సహాయం చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములై సేవలు అందించడం కొనసాగిస్తామని, దప్పు మల్లేష్‌కు భవిష్యత్తులో కూడా అవసరమైన వైద్య సహాయాన్ని ఫౌండేషన్ తరఫున అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ భవాని రాజు, మాజీ సర్పంచ్ చీకటి నాగమణి, చీకటి బీరయ్య, ఎల్లానూరు ప్రశాంత్, సంకపల్లి రాజ్‌కుమార్, కంజర్ల యాదగిరి, భవాని గోపాల్, ఆర్‌కే ఫౌండేషన్ సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్-6లో పాల్గొనండి..

- జాతీయ స్థాయిలో సత్తా చాటాలని గీతం విద్యార్థులకు పిలుపు

**పటాన్చెరు, జూలై 2 (సిరి న్యూస్):**

భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) మంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్–6.0లో గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు చురుకుగా పాల్గొని జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటాలని గీతం వెంచర్ డెవలప్మెంట్ సెంటర్ డిప్యూటీ డైరెక్టర్, ఎంఎస్ఎంఈ ఇంక్యుబేషన్ స్కీమ్ సమన్వయకర్త వికాస్ కుమార్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు.హ్యాకథాన్‌లో ఎంపికైన ప్రతి ఆవిష్కరణకు ఫంక్షనల్ ప్రోటోటైప్, ప్రూఫ్ ఆఫ్ కాన్సెప్ట్ లేదా వాణిజ్య పరంగా ఉపయోగపడే ఉత్పత్తిగా అభివృద్ధి చేసేందుకు రూ.15 లక్షల వరకు ఆర్థిక సహాయం అందజేస్తారని తెలిపారు. సమాజం, పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లకు పరిష్కారంగా నిలిచే వినూత్న సాంకేతిక ఆవిష్కరణలకు ఈ హ్యాకథాన్ వేదికగా నిలుస్తుందని పేర్కొన్నారు.గత ఏడాది నిర్వహించిన ఎంఎస్ఎంఈ ఐడియా హ్యాకథాన్–5.0లో గీతం నుంచి రెండు ప్రాజెక్టులు కేంద్ర ప్రభుత్వ నిధులకు ఎంపికయ్యాయని శ్రీవాస్తవ తెలిపారు. డాక్టర్ సత్యవ్రత దాష్ రూపొందించిన 'ఫ్లెక్సీహీల్' ప్రాజెక్టుకు రూ.10.2 లక్షలు, చంద్రకాంత మహంతి అభివృద్ధి చేసిన 'కోస్ట్–సేఫ్' ప్రాజెక్టుకు రూ.11.9 లక్షల ఆర్థిక సహాయం లభించిందని వివరించారు.ఎంఎస్ఎంఈ ఇన్నోవేషన్ పోర్టల్ ద్వారా జూలై 5లోపు దరఖాస్తులు సమర్పించాలని, ప్రతిపాదనలు పంపే సమయంలో గీతంను హోస్ట్ ఇన్‌స్టిట్యూట్‌గా ఎంపిక చేసుకోవాలని సూచించారు. వినూత్న ఆలోచనలు కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకోవాలని శ్రీవాస్తవ పిలుపునిచ్చారు.

GITAM
DEEMED TO BE UNIVERSITY

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి

**వెల్దుర్తి, జులై 02, (సిరి న్యూస్):**





వెల్దుర్తి మండలం మెల్లూరు, దామరంచ, గ్రామలలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మహేష్ రెడ్డి,ముఖ్య అతిథిలుగా హాజరై గృహప్రవేశంలో పాల్గొని ఇంటి యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన, రైతులకు రుణమాఫీ, గృహజ్యోతి పథకం ద్వారా నిరుపేదలకు కరెంటు కష్టాలు తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని వారు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో దామరంచ సర్పంచ్ నాగమణి విట్టల్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, నాయకులు తలారి మల్లేష్, శేఖర్ గౌడ్, సత్యం గౌడ్, ముక్తా బాయ్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓల్డ్ బోయిన్‌పల్లి కాంగ్రెస్‌కు కొత్త సారథి..

- ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ అధ్యక్షుడిగా అరవింద్ కిషోర్..
- డివిజన్‌కు కొత్త సారథి..
- అధిష్ఠానం నిర్ణయంపై హర్షం..
- పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్న అరవింద్..
- రేవంత్ రెడ్డి నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపిన అరవింద్ కిషోర్..



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి జూలై 2 ( సిరి న్యూస్ ):**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం దాదాపు రెండు దశాబ్దాల పాటు ఎలాంటి పదవులు ఆశించకుండా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసిన సీనియర్ నాయకులు, కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ సముచిత గుర్తింపు కల్పిస్తోంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన నాయకత్వానికి బాధ్యతలు అప్పగిస్తూ అధిష్ఠానం విశ్వాసాన్ని చాటుతోంది.ఈ నేపథ్యంలో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి. అరవింద్ కిషోర్ నాయుడు (సన్నీ బాండ్) కు ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పార్టీ అధిష్ఠానం బాధ్యతలు అప్పగించడం స్థానిక కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహాలను నింపింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల విజయవంతం కోసం నిరంతరం శ్రమించిన ఆయన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్, పార్టీ అధిష్ఠానం, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు తనపై ఉంచిన విశ్వాసానికి వి. అరవింద్ కిషోర్ నాయుడు (సన్నీ బాండ్) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తూ, ఓల్డ్ బోయిన్‌పల్లి 262వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటూ పార్టీ విజయానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అరవింద్ కిషోర్ నాయుడు నియామకంతో ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొన్నదని, పార్టీ మరింత బలోపేతమవుతుందనే విశ్వాసాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలు వ్యక్తం చేశారు..

# జర్నలిస్టుల హక్కుల సాధనకే జిల్లా మహాసభ !

- భారీ ఎత్తున నిర్వహణకు కమిటీల ఏర్పాటు

**సంగారెడ్డి: జూలై 2 (సిరి న్యూస్)**

జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా మహాసభను ఈనెల 9వ తేదీన భారీ ఎత్తున నిర్వహిస్తున్నామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే ఫైసల్, జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి , జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్తెలిపారు. మహాసభ ఏర్పాట్లకు సంబంధించి గురువారం సంగారెడ్డి లోని టీఎన్జీవో భవన్ లో సమీక్ష జరిగింది. ఈ సందర్భంగా ఫైసల్ మాట్లాడుతూ జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లక్ష్యంగా ఈ సభను నిర్వహిస్తున్నామని అన్నారు. చాలామంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇంకా రాలేదని, హెల్త్ కార్డు సమస్య ఇంకా పెండింగ్ లోనే ఉందని చెప్పారు. అదే సమయంలో ఉద్యోగ భద్రత కూడా లేకుండా పోయిందని అన్నారు. వీటన్నిటిపై చర్చించడానికి గాను 9వ తేదీన సంగారెడ్డిలో మహాసభ జరుపుతున్నామని వివరించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఇద్దరు పాత్రికేయులకు పదివేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నామని ప్రకటించారు.జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని పాత్రికేయుల సమస్యల పరిష్కారమే తమ యూనియన్ లక్ష్యం అని వెల్లడించారు. అంతేకాకుండా ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, చిన్న మధ్య తరహా పత్రికలు, ఉర్దూ పత్రికలు,కేబుల్ టీవీ, ఫోటోగ్రాఫర్లు ,వీడియో గ్రాఫర్లు దశాబ్దాలుగా ఈ వృత్తినే నమ్ముకుని జీవిస్తున్నారని అన్నారు. వారందరికీ ఈ




మహాసభ ద్వారా భరోసా కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డు, అక్రిడేషన్ కార్డులను సాధించడం జరుగుతుందన్నారు. మహాసభ నిర్వహణకు ఆహ్వాన కమిటీ, రిజిస్ట్రేషన్ కమిటీ, ఫుడ్ కమిటీ, వేదిక అలంకరణ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర అధ్?

# బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులుగా కర్రే వెంకటేశం

- నియామక పత్రాన్ని అందించిన జిల్లా అధ్యక్షుడు

**వెల్దుర్తి, జులై 2 (సిరి న్యూస్ ):**

వెల్దుర్తి మండల కేంద్రానికి చెందిన కర్రే వెంకటేశం విద్యార్థి దశ నుండి ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, హిందుత్వ భావజాలాలు కలిగిన వ్యక్తిగా మండల వ్యాప్తంగా గుర్తింపు పొందారు. భారతీయ జనతా పార్టీల చేరిన అనంతరం ,పార్టీ పట్ల నిబద్ధత, క్రమశిక్షణ, పార్టీ ఇచ్చిన ఆదేశాలను తూచా తప్పకుండా పాటించడం వంటి అంశాలను పార్టీకి



చేస్తున్న సేవలను పరిగణలోకి తీసుకొని అధిష్టానం గుర్తించి ఎంపి రఘునందన్ రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ మల్లేష్ గౌడ్ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ తనపై నమ్మకం నుంచి ఈ నియామకానికి సహకరించిన ఎంపీ రఘునందన్ రావు, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ భూచ్చేష్ యాదవ్, వెల్దుర్తి మండల అధ్యక్షుడు పడిగే. దాసు, జిల్లా నాయకుడు చెంది నర్సింలు, అలాగే మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి తగ్గట్టుగా మరింత బాధ్యతగా పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వారు అన్నారు.

# పీఆర్‌టీయూ–టీఎస్ గుమ్మడిదల మండల నూతన అధ్యక్షులుగా విజయ్ కుమార్

- ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్ నియామకం
- డివిజన్ స్థాయి సమావేశంలో నియామకాలను ప్రకటించిన సంఘం నాయకత్వం

**గుమ్మడిదల, జులై 2(సిరి న్యూస్):**

పీఆర్‌టీయూ–టీఎస్ గుమ్మడిదల మండల నూతన అధ్యక్షుడిగా మంబాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా బొంతపల్లి పాఠశాలకు చెందిన ఎం. విశ్వనాథ్ నియమితులయ్యారు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని పోతిరెడ్డిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహించిన పీఆర్‌టీయూ–టీఎస్ పటాన్‌చెరు, సంగారెడ్డి, ఆందోల్ డివిజన్‌ల స్థాయి సమావేశంలో ఈ నియామకాలను ప్రకటించారు. ఇటీవల గుమ్మడిదల మండల అధ్యక్షుడు ఉద్యోగ విరమణ చేయడంతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, సంఘం మండల ప్యానెల్ నిర్ణయం మేరకు నూతన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శిని నియమించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభు, గౌరవాధ్యక్షుడు తులసీరాం రాథోడ్, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గుండు లక్ష్మణ్ నేతృత్వంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి



పీఆర్‌టీయూ–టీఎస్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షుడు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సమర్థవంతంగా పనిచేస్తారని తెలిపారు.

# రైల్వే భూములపై పేదలకు న్యాయం చేయాలి..

- పటాన్‌చెరు రైల్వే స్టేషన్ ఆక్రమణపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎంపీ రఘునందన్ రావు
- రైల్వే భూములు, స్టేషన్, పాత ఈఎస్ఐ క్లినిక్ స్థలం పరిశీలన



**పటాన్‌చెరు, జూలై 2 (సిరి న్యూస్):**

పటాన్‌చెరు నియోజకవర్గంలోని జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఎంపీ రఘునందన్ రావు గురువారం విస్తృతంగా పర్యటించారు. రైల్వే భూముల్లో నివసిస్తున్న పేదల సమస్యలను తెలుసుకోవడంతో పాటు పటాన్‌చెరు రైల్వే స్టేషన్, పాత ఈఎస్ఐ క్లినిక్ స్థలాన్ని పరిశీలించారు.రైల్వే భూముల్లో ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్న పేదల విజ్ఞప్తి మేరకు అక్కడికి చేరుకున్న ఎంపీ, దోసెన్ చెరువు నుంచి పటాన్‌చెరు రైల్వే స్టేషన్ వరకు కాలినడకన పర్యటిస్తూ స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమక్షంలోనే రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు తనకు అందించాలని, త్వరలో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో పటాన్‌చెరు వరకు ఉన్న రైల్వే సౌకర్యాన్ని నిలిపివేసి ట్రాక్‌ను తొలగించిన తర్వాతే పేదలు అక్కడ ఇళ్లు నిర్మించుకున్నారని తెలిపారు. రైల్వే భూముల్లో నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధమే అయినప్పటికీ, పేదలకు న్యాయం జరిగేలా తమ వంతు ప్రయత్నం చేస్తామని చెప్పారు. త్వరలోనే రైల్వే అధికారులతో కలిసి మరోసారి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యకు పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అనంతరం పటాన్‌చెరు రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఎంపీ అక్కడ నెలకొన్న పరిస్థితులను పరిశీలించారు. స్టేషన్ ప్రహరీకి ఓ ప్రైవేట్ వ్యక్తి గేట్ ఏర్పాటు చేసి, రైల్వే స్థలాన్ని ఆక్రమించి



బోర్‌వెల్ తవ్వడం చూసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, పేదలకు నోటీసులు ఇస్తున్న అధికారులు స్టేషన్‌ను ఆక్రమించిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఆక్రమణదారులపై వెంటనే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం పాత ఈఎస్ఐ క్లినిక్ స్థలాన్ని పరిశీలించిన ఎంపీ, ఆ స్థలాన్ని కార్మికులకు ఉపయోగపడేలా అభివృద్ధి చేస్తామని తెలిపారు. త్వరలోనే కార్మిక శాఖ అధికారులతో కలిసి అక్కడికి వచ్చి అవసరమైన చర్యలు చేపడతామని కార్మికులకు హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్, సుధాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైల్వే భూముల్లో నివసిస్తున్న ప్రజలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన జోష్నా శివారెడ్డి.



**కుత్బుల్లాపూర్.జులై.02(సిరి న్యూస్).**



తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ సభ్యురాలు జ్యోత్స్న శివారెడ్డి జెడ్పీహెచ్ఎస్ షాపూర్ నగర్ పాఠశాలను గురువారం నాడు సందర్శించారు.ఈ సందర్భంగా CURE నిధులతో నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు.పాఠశాల ఆవరణలో పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు. CURE నిధులతో చేపడుతున్న పనులను నాణ్యతతో, నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్, స్కావెంజర్ నిధులు, CURE నిధులు,మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం వంటి కార్యక్రమాలు అమలవుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంక్షేమం గణనీయంగా మెరుగుపడుతున్నాయని ఆమె పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించేందుకు తెలంగాణ ఎడ్యుకేషన్ కమిషన్ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుందని తెలిపారు.

# ఎస్ఓటి వలలో గంజాయి స్మగ్లర్లు!

**34.5 కిలోల గంజాయి సీజ్**

**గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్**

**భారీగా మత్తు పదార్థాలు స్వాధీనం**



**అమీన్పూర్ జూలై 2 సిరి న్యూస్**

అమీన్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఓ ఆర్ ఆర్ సుల్తాన్పూర్ ఎగ్జిట్ నెంబర్ 4 వద్ద గురువారం ఉదయం 8 గంటల నుండి 8:45 నిమిషాల వరకు వాహనాల తనిఖీలు చేపట్టిన ఎస్ఓటి అధికారులు.తనిఖీల్లో భాగంగా అనుమానస్పదంగా వచ్చిన బొలెరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా వాహనంలో ఎండు గంజాయి 17 ప్యాకెట్లు లభించాయి, మొత్తం 34.5 కిలోల ఎండిన గంజాయి లభించింది అని తెలిపారు.స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 17 లక్షలు ఉంటుందని తెలిపారు.ఎస్ఓటి,పోలీసు అధికారులు మీడియా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం సుఖ్ దేవ్, సుమిత్, బాబుల్ మండల్,ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారించగా ఒడిస్సా రాష్ట్రం మల్కన్గిరి నుండి హైదరాబాదు కు గాంజాయ్ సప్లై చేస్తున్నట్టు అంగీకరించారు అని తెలిపారు.ఇద్దరిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించగా ఒక్కరు పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఆఫీసర్లు మరియు సిబ్బందినీ సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అభినందించారూ అని తెలిపారు.

# ఆర్థిక ఇబ్బందులతో తల్లి కొడుకు బలవన్మరణం

**మెదక్ జూలై, 02(సిరి న్యూస్)**



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక తల్లీ కొడుకు బలవన్మరణానికి పాల్పడిన సంఘటన హవేలీ ఘన్పూర్ మండలం ముత్తాయి కోటలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..నిజామాబాదు కు చెందిన భారతి (62), శ్రీకాంత్ (42)లు బ్రతుకు దెరువు కోసం గత కొన్నేళ్లు హైదరాబాద్ తో పాటు మెదక్ పట్టణంలో జీవనం కొనసాంచారు. మెదక్ లో ఇంటి అద్దెతో పాటు పోషణ ఖర్చులు ఎక్కువ అవుతున్నాయని గత సంవత్సర కాలం నుండి హవేలి ఘన్పూర్ మండలం ముత్తాయకోటలో తమ బంధువులు ఉన్నారని అక్కడకి మారారు. ఈ తరుణంలో తల్లి భారతికి గతనెల పక్షవాతం రావడంతో మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. అనంతరం ఇంటికి చేరుకున్నపటి నుండి తల్లి భారతికి సేవలు చేయడంతో పాటు రోజు పనికి వెళ్లలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని గురువారం నాడు తల్లీ కొడుకులు తనువు చాలించారు.శ్రీకాంత్ కు గతంలో పెళ్ళి అయింది కానీ కుటుంబ కాలహలతో భార్య నుండి దూరంగా ఉంటున్నాడు. మృతుడు శ్రీకాంత్ కు ఇద్దరు చెల్లెల్లు వారిద్దరి పెళ్లిళ్లు అయ్యాయి. కేవలం తల్లీ కొడుకులు మాత్రమే నివాసం ఉంటున్నారు. సమాచారం తెలుకున్న పోలీసులు ఘటన స్థలికి చేరుకొని కేసు నమోదు చేసి మృత దేహాలను పోస్ట్ మార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.

# మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం

- మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్
- అభివృద్ధి పనులు వేగవంతం
- మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్య
- 1వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన
- నాణ్యతతో, గడువులోగా పనులు పూర్తి చేయాలి

**గుమ్మడిదల, జులై2 (సిరి న్యూస్):**

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గురువారం పరిశీలించారు. పనుల పురోగతిని, నిర్మాణంలో వినియోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న ప్రతి అభివృద్ధి పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజాధనం వృథా కాకుండా ప్రతి రూపాయి ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండదని, పనుల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ సంధ్య మాట్లాడు స్థానిక ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, ప్రతి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ పాలకవర్గం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ప్రజల ఆరోగ్య భద్రతే లక్ష్యం.

- మాన్సూన్ పై ముందస్తు పటిష్ట కార్యచరణ రూపొందించాలి.
- అంటు వ్యాధులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలి.
- మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజారోగ్య పరిరక్షణ మనందరి కర్తవ్యం.
- వర్షా కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం.
- జిల్లాలో శానిటేషన్ ఆక్టివిటీ పగడ్బందీగా అమలు కావాలి.
- దోమలు పుట్టకుండా , కుట్ట కుండా లార్వాలను నిర్మూలించాలి.
- హైరిస్క్ గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా ముందస్తు ప్రణాళిక.
- ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రాణరక్షక మందులన్నింటినీ అందుబాటులో ఉంచాలి.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**మెదక్,జూలై 02(సిరి న్యూస్)**




మాన్సూన్ కు ముందస్తు పటిష్ట కార్యచరణ రూపొందించాలని,అంటు వ్యాధులను ఎదుర్కొనేందుకు సంసిద్ధంగా ఉండాలని,మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజారోగ్య పరిరక్షణ మనందరి కర్తవ్యం. వైద్య ఆరోగ్య, పంచాయతీ శాఖ అధికారుల సమన్వయంతోనే సాధ్యపడుతుందని జిల్లా కలెక్టర్ ప్రతిమసింగ్ అన్నారు.గురువారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా పంచాయతీ , అధికారులతో పరిసరాల పరిశుభ్రత వ్యాధుల నిర్మూలనే ధ్యేయంగా సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి ముందస్తు చర్యలు చేపట్టాలని వాతావరణం మారినప్పుడల్లా ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖతో పాటు లైన్ డిపార్ట్మెంట్స్ అలెర్ట్ గా వుండాలని అన్నారు.ఈ నాలుగు నెలలు మెడికల్ క్యాంప్స్ నిర్వహించాలని, ఫీవర్ సర్వే చేపట్టాలని , సూచించారు. డెంగ్యూ పట్ల ప్రజల్లో ఉన్న భయాలను దూరం చేయాలని,నిరంతరం ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని, తెలిపారు. మురికి కాల్వలు లేకుండా చూడాలని ,దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూడాలని ,డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. ముఖ్యంగా శానిటేషన్ డ్రైవ్ పర్ఫెక్ట్ గా చేయాలని, ప్రజలకు వ్యాధులు రాకుండా కాపాడాలని,వ్యాధులు వస్తే నిర్ధారణ పరీక్షలు నిర్వహించి తక్షణమే చికిత్స అందించాలని , తెలిపారు.డాక్టర్లు ప్రజలకు అందుబాటులో వుండాలని,ఆహారం, శుభ్రమైన మంచినీరు , వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన ,నివారణ మరియు చికిత్సలను ఆలస్యం లేకుండా చేయాలని వెల్లడించారు. జూలై 13 నాడు నేషనల్ డీ వార్మింగ్ ప్రోగ్రాం ( జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం) సందర్భంగా ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని, . చెప్పారు.లైన్ డిపార్ట్మెంట్స్ కలిసి ప్రోగ్రాం సక్సెస్ చేయాలని , మాపప్ ప్రోగ్రాం 20 నాడు నిర్వహించాలని తెలిపారు.అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని , మందులను , వ్యాక్సిన్ లను అందుబాటులో ఉంచాలని చెప్పారు.ప్రజారోగ్య పరిరక్షణకు. వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ, సమిష్టి కృషితో పటిష్ట ప్రణాళికతో ముందు చూపుతో వ్యవహరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈవో ఎల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. గణేశ్వర్ , డి.సి.హెచ్.ఎస్. డా. శివ దయాళ్, జిల్లా విద్యా శాఖాధికారి, రాజు, డి.డబ్లు.ఓ, హేమ భార్గవి ,డి.పి.ఓ, యాదయ్య, డి.పి.అర్.ఓ, రామచంద్ర రాజు, డిప్యుటి డి.ఎం.హెచ్.ఓ డా,సృజన , డా.జయమాలిని,ప్రోగ్రాం అధికారులు డా.నవ్య , డా.హరి ప్రసాద్ , డా.జయశ్రీ, నర్సాపూర్, తూప్రాన్ , రామాయం పేట్ , మెదక్ మునిసిపల్ కమిషనర్లు , పి.హెచ్.సి.మెడికల్ ఆదిసర్లు, ఎం.ఎల్.హెచ్.పి.లు , సూపర్వైజర్లు ఎంపీలు తదితరులు పాల్గొన్నారు .



# హరీష్ రావు అక్రమ అరెస్ట్ నీ తీవ్రంగా ఖండించిన

- మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్

**వెల్దుర్తి, జూలై 02, (సిరి న్యూస్):**



రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, గురుకుల పాఠశాలల టెండర్లలో అవినీతిని ఎండగట్టేందుకు సిద్ధమైన మాజీ మంత్రి హరీశ్‌రావును, ఇతర బీఆర్ఎస్ ముఖ్యనేతలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్టు చేయడాన్ని మెదక్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కోదండ కృష్ణ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్బంగా గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ ,మంత్రులు విసిరిన బహిరంగ చర్చ సవాలును స్వీకరించి, ఆధారాలతో సహా గన్‌పార్క్‌కు బయలుదేరిన బిఆర్ఎస్ నేతలను మార్గమధ్యలోనే అరెస్ట్ చేయడం ప్రభుత్వం యొక్క పిరికితనానికి, అప్రజాస్వామిక ధోరణికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న విమర్శలకు సమాధానం చెప్పలేక, పోలీసు బలగాలను అడ్డుపెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని ప్రయత్నించడం దుర్మార్గమని అన్నారు, ప్రజా సమస్యలపై చర్చిం చేందుకు ముందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను ముందస్తు అరెస్టులు చేయడం ద్వారా ప్రభుత్వం తన అసమర్థతను చాటుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని,అంతే కానీ ఇలాంటి అణచివేత చర్యలు మానుకోకపోతే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని వారు అన్నారు.

# మానవత్వం చాటుకుంటున్న శ్రీనివాస్ గౌడ్

**పాపన్నపేట్ జూలై 2 (సిరి న్యూస్) :**

నాగసానిపల్లి గ్రామానికి చెందిన తలారి కిష్టయ్య అకాల మరణం పట్ల బిగ్బంతి చెంది తక్షణమే స్పందించి బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు ఏడుపాయల శ్రీనివాస్ గౌడ్. కిష్టయ్య అంత్యక్రియల నిమిత్తము 5000వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దండోల్ల సామెల్, వార్డ్ మెంబర్ యండి ఉస్మాన్, మన్నే శ్రీనివాస్, రాజ్ కుమార్ తొగిట షేకులు, తలారి పెంటయ్య, వరిగొంతం ప్రసాద్, మేదర్ కిషన్, తదితరులు పాల్గొన్నారు.



# జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతో కేజీవీబీ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ!!

**శివంపేట జులై 2( సిరి న్యూస్ )**

శివంపేటమండల కేంద్రంలోని గూడూరు గ్రామంలో ఉన్నటువంటి కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు మరియు ప్రాథమిక పాఠశాల రత్నాపూర్ పాఠశాలకు జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ సహకారంతోజీబ్రానిక్ మైక్ సెట్ ను శ్రీనివాస్ ఆధ్వర్యంలో బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి బుచ్చనాయక్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ చేస్తున్నటువంటి సహాయ సహకారాలు మండలంలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మండల విద్యాధికారిగా



నేను ఆయా పాఠశాల విద్యార్థులు అందరూ కూడా మీ యొక్క సేవలను ఎల్లప్పుడూ గుర్తుంచుకొని మీ పట్ల అభిమానాన్ని కలిగి ఉంటారని మీరు అందించే ఇటువంటి వస్తువులు విద్యార్థుల ఏకాగ్రతని డైవర్ట్ కాకుండా చెప్పే విషయం పట్ల శ్రద్ధగా వినుటకు ఈ ఉపకరణం ఉపయోగపడుతుందని తెలియజేశారు.అదేవిధంగా గత సంవత్సరం నుండి మా మండలంలో మీరు అనేక పాఠశాలలకు ఈ విధంగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకుగాను ఎల్లవేళలా వరలక్ష్మి ఫౌండేషన్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల రత్నాపూర్ ప్రధానోపాధ్యాయులు అరికెల వెంకటేశం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు సామాజిక తనిఖీ






- రాష్ట్రంలోనే తొలిసారిగా కానుకుంట గ్రామంలో నిర్వహణ
- సంఘాల పనితీరుపై మహిళా గ్రామసభలో వివరాల వెల్లడి

**గుమ్మడిదల, జూలై 2 (సిరి న్యూస్):**

మహిళా సంఘాల పనితీరును మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది జిల్లాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన సామాజిక తనిఖీ కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల, పటాన్‌చెరు మండలాలను ఎంపిక చేశారు. ఈ మేరకు కానుకుంట గ్రామంలో రాష్ట్రంలోనే తొలిసారిగా సామాజిక తనిఖీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. కానుకుంట–2 గ్రామైక్య సంఘం పరిధిలోని 34 మహిళా సంఘాలకు సంబంధించిన కార్యకలాపాలను గత నెల 25వ తేదీ నుంచి పలు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంఘాల నిర్వహణ, పొదుపులు, అంతర్గత రుణాలు, లెక్కల నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి సామాజిక తనిఖీ చేపట్టారు. అనంతరం మహిళా గ్రామసభ నిర్వహించి, తనిఖీలో గుర్తించిన అంశాలను సంఘ సభ్యులకు వివరించారు. చిన్నచిన్న లోపాలను సరిదిద్దుకుని సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని మహిళలు తెలిపారు. ముఖ్యంగా సంఘ సభ్యులు తీసుకున్న అంతర్గత రుణాల విషయంలో వడ్డీలు మాత్రమే చెల్లిస్తూ, అసలు మొత్తాన్ని సకాలంలో తిరిగి చెల్లించని అంశాన్ని తనిఖీలో గుర్తించినట్లు అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన మహిళలు ఇకపై రుణాలను విడతల వారీగా సకాలంలో చెల్లిస్తూ సంఘాల ఆర్థిక క్రమశిక్షణను పాటిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల నిర్వహణ, పొదుపు అలవాట్లు, ఆర్థిక క్రమశిక్షణ గ్రామీణ మహిళల సాధికారతకు దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. సామాజిక తనిఖీ ద్వారా సంఘాల బలోపేతంతో పాటు సభ్యుల్లో బాధ్యత, జవాబుదారీతనం మరింత పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి ఉప సంచాలకురాలు ఉషారాణి, రాష్ట్ర కార్యాలయ ప్రతినిధి రాజేష్, జిల్లా ప్రాజెక్టు నిర్వాహకుడు జాన్ కెన్నడీ, సహాయ ప్రాజెక్టు నిర్వాహకుడు నరేందర్, సమన్వయకర్త వరలక్ష్మి, గ్రామ స్థాయి బాధ్యురాలు మహేశ్వరి, గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు యశోద, పూజ, మహిళా సంఘాల సభ్యులు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమంలో కాంగ్రెస్ పార్టీ ఘోర వైఫల్యం

**వంటేరు ప్రతాప్ రెడ్డి**

**గజ్వేల్, జూలై 02 (సిరి న్యూస్):**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాల అమలులో విఫలమైందని బీఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. తెలంగాణ భవన్‌లో చర్చలకు పిలిచి మాజీ మంత్రి హరీష్ రావు, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లను అరెస్ట్ చేయడం అన్యాయమని ఖండించారు.గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,



ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేకపోయిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత భారీగా అప్పులు తెచ్చుకున్నప్పటికీ రాష్ట్రంలో అభివృద్ధి పనులు కనిపించడం లేదని ఆరోపించారు.బీసీ సంక్షేమంలో అవినీతి జరిగిందనే ఆరోపణలపై చర్చలకు పిలిచి, అనంతరం వారిని అరెస్ట్ చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులకే స్పష్టత లేదని విమర్శించారు.రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, రైతుబంధు బాకీలు చెల్లించకపోవడంతో పాటు రైతు బీమా అమలులో లోపాలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# కాజల్ పెడుతున్నారా.. ఈ టిప్స్ పాటించండి

కాజల్ కళ్ల అందాన్ని పెంచుతుంది. ఈ కారణంగానే చాలా సంవత్సరాలుగా మహిళలు దీనిని ఉపయోగిస్తున్నారు. కానీ కాజల్‌ను రసాయనాలతో తయారు చేస్తారు. అందుకే కాజల్‌ను ప్రతి రోజు అప్లై చేయడం వల్ల కళ్ళకు హాని కలుగుతుంది. మీరు కూడా ప్రతి రోజు కళ్లకు కాజల్‌ను అప్లై చేస్తున్నట్లయితే కనక కాజల్ వల్ల కలిగే సైడ్ ఎఫెక్ట్స్ గురించి ముందుగా తెలుసుకోండి. మహిళల మేకప్‌లో కాజల్‌ను తప్పకుండా ఉపయోగిస్తారు. ఇది కళ్ళను మరింత అందంగా మార్చడానికి, వాటి అందాన్ని మెరుగుపరచడానికి ఉపయోగించబడుతుంది. ఈ కారణాల వల్ల చాలా మంది మహిళలు ప్రతిరోజు కాజల్‌ను కళ్లకు ఉపయెగిస్తుంటారు.కానీ ఇలా చేయడం వల్ల కళ్లకు హాని కలుగుతుందనే విషయాల గురించి చాలా మందికి తెలియదు.

### కాజల్‌ను రోజు అప్లై చేయడం వల్ల కలిగే నష్టాలు

కాజల్‌ని రోజు వాడితే కంటి ఇన్‌ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉంటుంది. కాజల్ కళ్లకు అప్లై చేసినప్పుడు బ్యాక్టీరియా, ఇతర క్రిములు కూడా దాని ద్వారా కళ్ల లోకి ప్రవేశిస్తాయి. ముఖ్యంగా కాజల్ పాతదైనా లేదా మరొకరి కాజల్ ఉపయోగించినా కూడా కంటి ఇన్ఫెక్షన్, కళ్లు ఎర్రబడడం, దురద, మంట, కంటి నుంచి నీరు కారడం వంటి సమస్యలు వస్తాయి.

### కంటి చికాకు

కాజల్‌లో ఉండే రసాయనాలు కంటి చికాకును కలిగిస్తాయి. కాజల్ నాణ్యత బాగా లేకుంటే, దాని ప్రమాదం మరింత పెరుగుతుంది. ఇలా చాలా కాలం పాటు జరిగితే, కళ్ళు కూడా దెబ్బతింటాయి. అందుకే నాసిరకం కాజల్ ఉపయోగించకుండా ఉంటే మంచిది.





### కళ్ళు పొడిబారడం:

కాజల్‌ని రోజు అప్లై చేయడం వల్ల కొన్నిసార్లు కళ్లు పొడిబారతాయి. కళ్ళు పొడిబారడం వల్ల కళ్లు ఎరుపు రంగులోకి మారి చికాకును కలిగిస్తాయి. అంతే కాకుండా అస్పష్టంగా కనిపించే ప్రమాదం కూడా ఉంటుంది.

### పొడి కంటి సిండ్రోమ్:

ఇప్పటికే డ్రై ఐ సిండ్రోమ్‌తో బాధపడుతున్నవారు ప్రతి రోజు కాజల్‌ను అప్లై చేస్తే.. పరిస్థితి మరింత దిగజారవచ్చు. డ్రై ఐ సిండ్రోమ్ యొక్క లక్షణాలు కళ్ల ఎరుపు, మంట, దురద, అస్పష్టమైన దృష్టి.

### కంటిచూపు దెబ్బతినడం:

మీరు ప్రతిరోజు కాజల్‌ను అప్లై చేస్తున్న వారి కళ్ళలో ఇన్ఫెక్షన్ లేదా చికాకు అనిపిస్తే జాగ్రత్త పడండి . ఎందుకంటే అది మీ దృష్టిని కూడా ప్రభావితం చేస్తుంది. కళ్లలో ఇన్ఫెక్షన్ లేదా చికాకు కారణంగా కళ్లు సరిగ్గా కనిపించవు. అంతే కాకుండా కంటి చూపు బలహీనపడే ప్రమాదం కూడా ఉంది.

### ఈ విషయాలు తప్పక పాటించండి

కాజల్‌ని కొనేటప్పుడు ఏ విషయాలు గుర్తుంచుకోవాలి ?

మంచి నాణ్యమైన కాజల్‌ని కొనుగోలు చేయండి.

మంచి కాజల్ బ్రాండ్‌ని ఎంచుకోండి.

కాజల్ గడువు తేదీని చెక్ చేయండి.

కాజల్‌ని ఎవరితోనూ పంచుకోవద్దు.

కాజల్‌ను అప్లై చేసేటప్పుడు, మీ చేతులను శుభ్రంగా ఉంచండి. కాజల్ లిడ్‌ను తాకకూడదు.

రోజు రాత్రి పడుకునే ముందు కళ్లకు ఉన్న కాజల్‌ని తొలగించండి.

మీరు కాజల్‌ను అప్లై చేయడానికి బ్రష్‌ని ఉపయోగిస్తుంటే, దానిని క్రమం తప్పకుండా శుభ్రం చేయండి.

మీకు కళ్లలో ఏదైనా సమస్య అనిపిస్తే, వైద్యుడిని సంప్రదించండి



# కార్తీకమాసంలో దీపారాధన ఎలా చేయాలి?

హిందువులు కార్తీక మాసాన్ని చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. ఈ మాసం అంతా ఎంతో భక్తి శ్రద్ధలతో శివుడికి దీపారాధన చేస్తారు. ఏడాది మొత్తం పూజలు చేస్తే కలిగే పుణ్య ఫలం.. ఈ ఒక్క నెలలో చేసే పూజలకు కలుగుతుందని నమ్ముతారు. అయితే కార్తీక మాసంలో దీపాలు వెలిగించడం, దీపదానం చేయడం వల్ల కోటి రెట్ల పుణ్యఫలం లభిస్తుందని చెబుతారు. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం.. ప్రత్యేకించి కార్తీక సోమవారాలు, ఏకాదశి, ద్వాదశి పౌర్ణమి వంటి పర్వదినాల్లో శివాలయాల్లో ఆవు నెయ్యి లేదా నువ్వుల నూనెతో దీపాలు వెలిగించడం చాలా శుభప్రదం, శ్రేష్టం. అయితే కార్తీక దీపాలను ఆవు నెయ్యి, నువ్వుల నూనెతోనే వెలింగించడం వెనుక ఓ ప్రాముఖ్యత ఉంది. అదేంటో ఇప్పుడు తెలుసుకోండి..

**దీపాలు నువ్వుల నూనె, ఆవు నెయ్యితోనే ఎందుకు**

కార్తీక మాసంలో ఆవునెయ్యి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగించడం వల్ల సర్వ పాపాలు తొలగి, పుణ్యగతులు సిద్ధిస్తాయని విశ్వాసం. అయితే మాసమంతా దీపాలు వెలిగించలేని వారు.. పౌర్ణమి నాడు ఒకేసారి 365 వత్తులు వెలిగిస్తారు. ఇలా చేస్తే దైవానుగ్రహం కలుగుతుందని చెబుతారు. అంతేకాదు కార్తీకమాసంలో దీపం పెట్టడం ఆయువును ప్రసాదిస్తుందని నమ్ముతారు. శాస్త్రీయంగా ప్రకారం నువ్వుల నూనె నుంచి వచ్చే పొగ వాసన పీల్చడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని చెబుతుతారు. అందుకే కార్తీక మాసంలో ఉదయం, సాయంత్రం దీపం పెట్టాలని సూచిస్తారు.



# చలికాలంలో డ్రై ఫ్రూట్స్ తినొచ్చా?



ఖర్జూరాలు అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. వీటిలో విటమిన్లు, పొటాషియం, కాల్షియం, ఖనిజాలు, ఫైబర్, ఫాస్పరస్, కాపర్, మెగ్నీషియంలు పుష్కలంగా ఉంటాయి. ముఖ్యంగా శీతాకాలంలో వీటిని తప్పనిసరిగా తీసుకోవాలి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. చలికాలం ప్రారంభమైనప్పుడు, బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కారణంగా.. జలుబు, ఫ్లూ వైరస్‌లు ఎక్కువ అట్టాక్ చేస్తాయి. ఖర్జూరం తీసుకోవడం వల్ల ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. ఇవి బలమైన ఎముకల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయి. ఇన్ని లాభాలు ఇచ్చే ఖర్జురాన్ని షుగర్ పేషెంట్స్ మాత్రం దూరం పెట్టాల్సిందే.. ఇందులో ఉండే షుగర్ లెవల్స్ షుగర్ పేషెంట్స్ కి చాలా ప్రమాదం.





## కాగితం పడవలు బృందానికి చిరు అభినందనలు



కర్ణాటక రాష్ట్రంలోని చింతామణిలో ఆర్టీసీ డ్రైవర్‌గా పనిచేస్తూ, కాలక్రమేణా ఒక చిత్ర నిర్మాతగా మారిన మెగా అభిమాని అంజనప్ప , 45 మంది తన స్నేహితులు, 'కాగితం పడవలు' చిత్రబృందంతో కలిసి చిరంజీవి పై ఉన్న అభిమానంతో, వందల కిలోమీటర్లు ప్రయాణించి మరీ హైదరాబాద్‌లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తదానం చేశారు. 'రక్తదానం చేయండి.. ప్రాణదాతలు కండి' అని మెగాస్టార్ చిరంజీవి ఇచ్చిన పిలుపును గుండెల్లో నింపుకుని, లక్షలాది మంది ప్రాణాలను కాపాడటంలో మెగాభిమానులు ఎప్పుడూ ముందుంటారని మరోసారి వారంతా నిరూపించారు. ఈ విషయం చిరంజీవి వరకు చేరడంతో ఆయన చాలా హ్యాపీగా ఫీలయ్యారు. విశేషం ఏంటంటే.. అంజనప్ప ఇంతవరకు చిరంజీవిని నేరుగా కలవలేదు. కేవలం చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌కు వచ్చి తన బాధ్యతగా తన చిత్ర బృందంతో కలిసి రక్తదానం చేసి వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి.. సినిమా షూటింగ్, ఇతర సామాజిక కార్యక్రమాలతో తీరిక లేకుండా ఉన్నప్పటికీ.. అంజనప్ప అండ్ టీమ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ స్వయంగా ఒక లెటర్ పంపించారు. ప్రియమైన అంజనప్ప, గాయత్రమ్మ.. ఇంకా 'కాగితం పడవలు' చిత్రయూనిట్ సభ్యులకు.. మానవత్వాన్ని పరిమళింపజేస్తూ, సమాజం పట్ల మీ బాధ్యతను చాటుతూ మీరు చేపట్టిన రక్తదాన సేవా కార్యక్రమానికి నా హృదయపూర్వక అభినందనలు. ఈరోజు చిరంజీవి బ్లడ్ బ్యాంక్‌లో 'కాగితం పడవలు' చిత్రయూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో మొత్తం 23 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవడం ఎంతో ఆనందాన్ని కలిగించింది. వైద్య కారణాల వల్ల రక్తదానం చేయలేకపోయిన వారు, ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములు కావాలనే సంకల్పంతో రావడం కూడా ప్రశంసనీయం.

## కత్రినా కైఫ్ ప్రస్థానం

బాలీవుడ్‌లో అగ్ర కథానాయికగా గుర్తింపు పొందిన కత్రినా కైఫ్ తన ప్రతిభతో సినీ పరిశ్రమలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. చదువు కంటే నటనపై ఆసక్తి పెంచుకున్న ఆమె, కష్టపడి స్టార్ హీరోయిన్‌గా ఎదిగి కోట్లాది మంది అభిమానులను సంపాదించారు. ప్రస్తుతం అత్యధిక పారితోషికం అందుకునే నటీమణుల్లో ఆమె ఒకరిగా నిలిచారు. తెలుగు ప్రేక్షకులకు కూడా కత్రినా కైఫ్ సుపరిచితమే. వెంకటేష్ కథానాయకుడిగా నటించిన 'మల్లీశ్వరి' చిత్రంతో టాలీవుడ్‌లో అడుగుపెట్టిన ఆమె తొలి చిత్రంతోనే మంచి విజయాన్ని అందుకున్నారు. అనంతరం బాలకృష్ణ సరసన 'అల్లరి పిడుగు' చిత్రంలో నటించారు. అయితే ఆ చిత్రం ఆశించిన విజయాన్ని అందుకోకపోవడంతో తిరిగి బాలీవుడ్‌పై దృష్టి సారించారు. హిందీ చిత్రసీమలో వరుస విజయాలతో అగ్ర కథానాయికగా ఎదిగిన కత్రినా, ప్రముఖ హీరో విక్కీ కౌశల్‌ను వివాహం చేసుకుని కొత్త జీవితాన్ని ప్రారంభించారు. వివాహం అనంతరం కూడా ఎంపిక చేసిన చిత్రాల్లో నటిస్తూ సినీ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు. గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూలో తాను పదో తరగతి పూర్తి చేయలేదని కత్రినా వెల్లడించారు. అయినప్పటికీ తన ప్రతిభతో ఒక్కో చిత్రానికి సుమారు రూ. 25 కోట్ల వరకు పారితోషికం అందుకునే స్థాయికి చేరుకున్నారు. ఆమె ఆస్తుల విలువ రూ. 200 కోట్లకు పైగానే ఉంటుందని సినీ వర్గాల అంచనా. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ చురుకుగా ఉంటూ అభిమానులతో నిరంతరం మమేకమవుతున్నారు.



## ఆల్ఫా సెన్సార్ పూర్తి.. 3న విడుదల



శివ్ రావైల్ దర్శకత్వంలో, అలియా భట్, శర్వరి ప్రధాన పాత్రలు పోషిస్తున్న భారీ యాక్షన్ మూవీ 'ఆల్ఫా'. జులై 3న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా తాజాగా సెన్సార్ పనులు పూర్తి చేసుకుంది. ఈ చిత్రానికి సెన్సార్ బోర్డు ఇప్పటికే యూ/ఏ సర్టిఫికెట్ జారీ చేసింది. సినిమాలో కొన్ని మార్పులు చేయాలని కోరింది. ద్వితీయార్థంలో వచ్చే కొన్ని సన్నివేశాల తీవ్రతను తగ్గించి, ప్రత్యామ్నాయ దృశ్యాలను పెట్టాలని సూచించింది. ప్రథమార్థంలోని ఓ డైలాగ్‌ను తొలగించి, మరో రెండు సంఘటనల విజువల్స్‌ను తగ్గించాలని ఆదేశించింది. మద్యం తీసుకునే సన్నివేశాల్లో గమనిక వేయాలని, మూవీలోని అన్ని పాటలకూ సబ్‌టైటిల్స్ జోడించాలని కోరింది. సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ కోసం వారి తల్లిదండ్రుల నుంచి అనుమతి లేఖను సమర్పించాలని ఆదేశించింది. తాజాగా ఆల్ఫా ఈ పనులన్నీ పూర్తి చేసుకుంది. ఈ భారీ యాక్షన్ సినిమా నిడివి 2 గంటల 20 నిమిషాల 48 సెకన్లు. ఆదిత్య చోప్రా నిర్మించిన ఈ మూవీలో బాబీ దియోల్, అనిల్ కపూర్ కీలక పాత్రలు పోషిస్తుండగా, హృతిక్ రోషన్ అతిథి పాత్రలో కనిపించనున్నారు.

## టాక్సిక్ నుంచి లేడీస్ అండీస్ గ్లింప్స్ విడుదల

రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ గ్లింప్స్ ఎట్టకేలకు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో పీరియడ్ గ్యాంగ్‌స్టర్ డ్రామాగా తెరకెక్కుతున్న హై-బడ్జెట్ చిత్రం 'టాక్సిక్: ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్'. ఇప్పటివరకు యష్ లుక్స్, యాక్షన్‌తోనే సెన్సేషన్ క్రియేట్ చేసిన మేకర్స్, తాజాగా ఈ చిత్రంలోని పవర్‌ఫుల్ మహిళా పాత్రలను పరిచయం చేస్తూ మరింత బోల్డ్‌గా 'లేడీస్ అండ్ లేడీస్' గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ ఊహించని విధంగా అత్యంత బోల్డ్, రా అండ్ రస్టిక్ విజువల్స్‌తో సాగింది. చిత్రంలో నటిస్తున్న లేడీస్ అందరినీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో ఎంతో పవర్‌ఫుల్‌గా ప్రెజెంట్ చేశారు. నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి, తారా సుతారియా, మరియు రుక్మిణి వసంత్ లతో కూడిన ఈ భారీ లేడీ కాస్టింగ్ గ్లింప్స్‌లో మునుపెన్నడూ చూడని బోల్డ్ అవతార్లలో కనిపించి షాక్ ఇచ్చారు. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అద్భుతమైన విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. 'డాడీ ఈజ్ హోమ్' అంటూ యష్ ఎంతటి పవర్‌ను చూపించాడో, ఈ లేడీ గ్యాంగ్ అంతకంటే ఎక్కువ 'టాక్సిక్'గా ఉండబోతోందని ఈ గ్లింప్స్ ద్వారా స్పష్టమైంది. కెవిఎన్ ప్రొడక్షన్స్ మరియు యష్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్లపై వెంకట్ కె. నారాయణ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ భారీ పాన్-ఇండియా చిత్రం ఆగస్ట్ 26, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



## యషికా ఆనంద్ సినీ ప్రయాణం

తమిళ సినీ పరిశ్రమలో గ్లామరస్ పాత్రలు, ప్రత్యేకమైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న నటి యషికా ఆనంద్ సినీ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తున్నారు. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన ఆమె, తక్కువ సమయంలోనే కథానాయికగా ఎదిగి తమిళ ప్రేక్షకుల్లో మంచి ఆదరణను సంపాదించారు. సినిమాలతో పాటు రియాలిటీ షోల ద్వారా కూడా ఆమెకు ప్రత్యేక అభిమాన వర్గం ఏర్పడింది. 1999 ఆగస్టు 4న న్యూఢిల్లీలో జన్మించిన యషికా ఆనంద్ అనంతరం చెన్నైలో స్థిరపడ్డారు. 2016లో విడుదలైన 'ధురువంగల్ పత్తినారు' చిత్రంతో సినీరంగంలో అడుగుపెట్టిన ఆమె, సహాయ పాత్రలో నటించినప్పటికీ తన నటనతో గుర్తింపు పొందారు. 2018లో విడుదలైన 'ఇరుట్టు అరైయిల్ మురట్టు కుత్తు' చిత్రంలో పోషించిన పాత్రతో యషికా ఒక్కసారిగా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించారు. అదే ఏడాది ప్రసారమైన 'బిగ్‌బాస్ తమిళం – రెండో సీజన్'లో పాల్గొని మరింత ప్రజాదరణను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఆమెకు అభిమానులను మరింత పెంచింది. తర్వాత 'జాంబీ', 'సిల నొడిగలిల్', 'వెపన్', 'డీడీ నెక్స్ట్ లెవల్' వంటి చిత్రాల్లో నటించిన యషికా ప్రస్తుతం 'టీఎన్ 2026', 'రాజభీమ', 'కలెక్టర్', 'టాస్' తదితర చిత్రాలతో బిజీగా ఉన్నారు. మోడల్‌గా ప్రారంభమైన ఆమె ప్రస్థానం ప్రస్తుతం దక్షిణ భారత చిత్రసీమలో గుర్తింపు పొందిన నటిగా కొనసాగుతోంది. సినిమాలతో పాటు సామాజిక మాధ్యమాల్లోనూ చురుకుగా ఉంటూ యువతలో మంచి ఆదరణను పొందుతున్నారు.

The imprint line should be printed legibly as Printed by Published by BADHE JAYASHREE on behalf of BADHE JAYASHREE, printed at and published at PLOT NO. 104, KAPIL KAUSALYA APARTMENT, SHILPA CERENY COUNTY VENCHER, POTHIREDDYPALLY editor BADHE JAYASHREE.